జనం కోసం - మన అక్షరం

అక్షర వెలుగు

TELTEL02057

www.aksharavelugu.com

తెలుగు దిన పత్రిక

E-Paper on click

ఆది వారం
10.04.2022
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్
సంపుటి - 01, సంచిక-47
పేజీలు - 4 వెల రూ. 5
aksharavelugudaily@gmail.com

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak

నేడు భద్రాద్రిలో సీతారామ కళ్యాణం

- పట్టు వస్త్రాలు సమర్పించనున్న మంత్రి
- హాజరు కానున్న గవర్నర్ తమిళసై
- భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు
- భక్తులకు ప్రవేశంతో తరలివస్తున్న ప్రజలు
- ప్రత్యేక బస్సులు నడుపుతున్న ఆర్టీసీ

భద్రాచలం, ఏప్రిల్ 9 (అక్షర వెలుగు): భద్రాచలంలో శ్రీరామనవమి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. రామయ్య కల్యాణంలో ప్రధాన ఘట్టాలు ఆవిష్కృతం కానున్నాయి. నేడు కళ్యోణోత్సవానికి భారీగా ఏర్పాట్లు చేశారు. గత రెండేళ్లుగా కరోనాతో ఉత్సవాలు కేవలం ఆలయానికే పరిమితం అయ్యాయి. ఈయేడు భక్తులకు అనుమతించడంతో యధావిధిగా మిథిలా వేదికపై కళ్యాణోత్సవం తిలకించే భాగ్యం కలగనుంది. ఆదివారం ఉదయం 10.30 గంటలకు శ్రీ సీతారాముల కల్యాణం జరుగనుంది. 11న శ్రీరామచంద్ర పట్టాభిషేకం వేడుక నిర్వహిస్తారు. దేవదేవుల కల్యాణానికి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. భక్తులు రాములవారి కల్యాణాన్ని తిలకించేందుకు వీలుగా మిథాల స్టేడియంలో చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. భక్తుల కోసం 2.5 లక్షల తలంబ్రాల ప్యాకెట్లు మిగతా 2ప

నేటినుంచి 18 ఏళ్లు పైబడ్డ వారికి బూస్టర్ డోస్

ఏర్పాట్లుచేసిన వైద్యారోగ్య శాఖ

యువత అంతా తీసుకోవాలన్న ఆరోగ్య శాఖ

హైదరాబాద్, ఏప్రిల్ 9 (అక్షర వెలుగు): ఈ నెల 10 ఆదివారం నుంచి 18 ఏళ్లు పైబడిన వారికి బూస్టర్ డోసు ఇవ్వనున్నట్లు రాష్ట్ర ఆరోగ్య శాఖ సంచాలకులు శ్రీనివాసరావు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం బూస్టర్ డోసు టీకా ఇచ్చేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని.. రెండో టీకా తీసుకుని 9 నెలలు నిండిన వారు ఇందుకు అర్హులని ఆయన వెల్లడించారు. కరోనా విజృంభణ నేపథ్యంలో టీకా మిగతా 2ప

ఇక పై తెలంగాణలో డ్రగ్స్ దందా సాగదు

- డ్రగ్స్ దందా నడపాలనుకుంటే పారిపోండి
- అలాంటి వారికి నగరబహిష్కరణ తప్పదు
- పబ్బుల్లో గబ్బులేపితే అంతే సంగతులు
- పబ్బు యజామనులను హెచ్చరించిన మంత్రి శ్రీనివాసగౌడ్

హైదరాబాద్, ఏప్రిల్ 9 (అక్షర వెలుగు): పబ్బుల్లో ఇకముందు ఎలాంటి డ్రగ్స్ పట్టుబడ్డా కఠినచర్యలు తీసుకుంటా మని, అలాంటివారిని పిడియాక్ట్ కిందకేసు నమోదుచేసి బొక్కలో తోస్తామని ఎక్సైజ్‌శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. డ్రగ్స్ దందా నిర్వహించాలనుకునే వారు దేశం విడిచి పారిపోవాలని కూడా హెచ్చరించారు. రాష్ట్రంలో, హైదరాబాద్‌లో ఎటువంటి అవాంఛనీయ కార్యక్రమాలు జరగకూడదని సీఎం కేసీఆర్ నిర్ణయించారని, అందుకు అనుగుణంగా వ్యవహారాం చేయాలనుకునే వారు మాత్రమే ఉండాలన్నారు. హైదరాబాద్ నగరంలో ఓ పబ్ వ్యవహారం రచ్చగా మారింది.. పలువురు ప్రముఖుల పిల్లలను తప్పించారనే ఆరోపణలు కూడా వచ్చాయి.. ఈ క్రమంలో శనివారం హైదరాబాద్‌లోని టూరిజం ప్లాజాలో పబ్ నిర్వాహకులతో ఎక్సైజ్‌శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ సమావేశం నిర్వహించారు.. ఈ భేటీలో ఎక్సైజ్ శాఖ అధికారులు కూడా పాల్గొన్నారు.. ఈ సందర్భంగా పబ్ నిర్వాహకులకు శ్రీనివాస్ గౌడ్ వార్నింగ్ ఇచ్చారు.. అసాంఘిక కార్యకలాపాలు చేసేవారు ఎంతటి మిగతా 2ప

ప్రముఖ సినీనటుడు బాలయ్య కన్నుమూత

పుట్టిన రోజే 94 ఏళ్ల వయసులో తుదిశ్వాస

సంతాపం ప్రకటించిన చిత్రప్రముఖులు

హైదరాబాద్, ఏప్రిల్ 9 (అక్షర వెలుగు): టాలీవుడ్ లో విషాదం నెలకొంది. ప్రముఖ సీనియర్ నటుడు బాలయ్య శనివారం ఉదయం కన్నుమూశారు. ఆయన వయసు 94 సంవత్సరాలు. హైదరాబాద్ యూసఫ్ గూడలోని తన స్వగృహంలో శ్రీ బాలయ్య తుదిశ్వాస విడిచారు. ఏప్రిల్ 9న మిగతా 2ప

గవర్నర్‌కు

రాజకీయాలెందుకు?

ఢిల్లీలో మీడియాతో మాట్లాడాల్సిన అసవరం ఉందా

అసలు గవర్నర్ వ్యవస్థతో పనేముంది

మీడియా సమావేశంలో మంత్రి తలసాని వ్యాఖ్యలు

హైదరాబాద్, ఏప్రిల్ 9 (అక్షర వెలుగు): తెలంగాణ రాజకీయాలు ఇప్పుడు గవర్నర్ తమిళిసై చుట్టూ తిరుగు తున్నాయి.. ప్రభుత్వంపై ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆమె చేసిన వ్యాఖ్యలు చర్చగా మారాయి.. ఇక, కొందరు ఆమెను సపోర్ట్ చేస్తుంటే.. అధికార టీఆర్ఎస్ మాత్రం ఆమెను టార్గెట్ చేసి కౌంటర్ ఎటాక్ మిగతా 2ప

భాషా దురభిమానం సరికాదు అమిత్ షా వ్యాఖ్యలపై కెటిఆర్ మండిపాటు

హైదరాబాద్, ఏప్రిల్ 9 (అక్షర వెలుగు): కేంద్రం పై రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీ ఆర్ మరో సారి మండిపడ్డారు. వి విధ రాష్ట్రాలకు చెందిన ప్రజలు మాట్లాడుకునేటప్పుడు ఇంగ్లీష్, స్థానిక భాషల్లోనే కాకుండా, తప్పకుండా హిందీలోనే మాట్లాడాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను కేటీఆర్ తీవ్రంగా తప్పుబట్టారు. అమిత్ షా వ్యాఖ్యలపై కేటీఆర్ ట్విట్టర్ వేదికగా ఘాటుగా స్పందించారు. భారతదేశం ఒక వసుధైక కుటుంబమని పేర్కొన్న మిగతా 2ప

గుజరాత్‌లోనూ కొత్త వేరియంట్ గుర్తింపు

నిర్ధారణకు ఎన్‌సిడిసికి నమూనాల అందచేత ● అధికారికంగా ధృవీకరించిన ఆరోగ్య శాఖ

గాంధీనగర్, ఏప్రిల్ 9 (అక్షర వెలుగు): దేశంలో కరోనా మహమ్మారి వ్యాప్తి క్రమంగా అదుపులోకి వస్తోన్న సమయంలో కొత్త వేరియంట్ 'ఎక్స్‌ఈ' కలకలం సృష్టిస్తోంది. ఇటీవల ముంబయిలో ఈ రకం కేసు బయటపడినట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా గుజరాత్‌లోనూ తొలి ఒమిక్రాన్ 'ఎక్స్‌ఈ' కేసు నమోదైనట్లు ఆరోగ్య శాఖ అధికారిక వర్గాల సమాచారం. ఒమిక్రాన్ కంటే అత్యంత వేగంగా వ్యాప్తి చెందుతున్న కరోనా ఎక్స్‌ఈ వేరియంట్ గుజరాత్‌లో వెలుగుచూసింది. వడోదరకు చెందిన 60 ఏండ్ల వృద్ధుడిలో ఈ సరికొత్త వేరియంట్‌ను గుర్తించారు. ప్రస్తుతం అతడు ఆరోగ్యంగా ఉన్నాడని అధికార వర్గాలు సమాచారం అందించాయి. అతనికి మార్చి 13న కరోనా పాజిటివ్ వచ్చిందని, వారం రోజుల్లోనే అతడు కోలుకున్నాడని చెప్పారు. ఇప్పుడు హోం ఐసోలేషన్‌లో ఉన్నాడని వెల్లడించారు. అయితే అది కచ్చితంగా ఎక్స్‌ఈ వేరియంటేనా కాదా అన్నది ఇంకా స్పష్టంగా తెలియడం లేదు.ఎక్స్‌ఈ వేరియంట్ సోకినట్లుగా భావిస్తోన్న వ్యక్తి నమూనాలను నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ (ఎన్‌సీడీసీ)కు పంపినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. కరోనా సరికొత్త రూపం మిగతా 2ప

టీఆర్ఎస్ వడ్ల రాజకీయం వెనుక మహాకుట్ర

బ్రోకర్ల మాఫియాతో సీఎం కేసీఆర్ కుమ్మక్క

తక్కువ ధరలకే రైతులు ధాన్యం అమ్ముకునే పరిస్థితులు

కెసిఆర్ కుట్రలపై పోరాడుదాం రండి..బిజెపి నేత బండి పిలుపు

హైదరాబాద్, ఏప్రిల్ 9 (అక్షర వెలుగు): టీఆర్ఎస్ వడ్ల రాజకీయం వెనుక మహా కుట్ర జరుగుతోందని, బ్రోకర్ల మాఫియాతో సీఎం కేసీఆర్ కుమ్మక్కయ్యారని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆరోపించారు. భారీ ఎత్తున మిగతా 2ప

భద్రాచలానికి ప్రత్యేక బస్సులు

హైదరాబాద్, ఏప్రిల్ 9 (అక్షర వెలుగు): శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలానికి హైదరాబాద్ నుంచి ఆర్టీసీ 70 ప్రత్యేక బస్సులు నడుపుతోంది. వేడు కల్లో పాల్గొనేందుకు వెళ్లే భక్తుల కోసం 9, 10 తేదీల్లో రెగ్యులర్ సర్వీసులకు అద నంగా 70 స్పెషల్ సర్వీసులు నడుపుతు న్నట్లు తెలిపారు. ఎంజీబీఎస్‌తో పాటు ఎల్ బీనగర్ ముఖ్య కూడళ్ల నుంచి ప్ర త్యేకబస్సు లు అందుబాటులో ఉంటాయని, రిజర్వేషన్ కౌంటర్ల నుంచి టికెట్లు బుక్ చేసుకో వచ్చన్నారు. రద్దీ పెరిగితే బస్సుల సంఖ్య పెంచుతామని అధికారులు తెలి పారు.

శ్రీరామనవమి తో మద్యం దుకాణాల బంద్

హైదరాబాద్, ఏప్రిల్ 9 (అక్షర వెలుగు): శ్రీరామనవమి సందర్భంగా మద్యం అమ్మకాలపై నిషేధం విధించినట్లు పోలీసులు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం 6 గంటల నుంచి సోమవారం ఉదయం 6 గంటల వరకు హైదరాబాద్‌లో మద్యం మిగతా 2ప

జిల్లా టీఆర్ఎస్‌లో ముసలం

మంత్రి సత్యవతి తీరుపై మండిపాటు

ములుగు, ఏప్రిల్ 9 (అక్షర వెలుగు): ములుగు జిల్లా టీఆర్ఎస్‌లో ముసలం రాజుకుంది. తాడ్వాయిలో జెడ్పీటీసీలు, మండల అధ్యక్షుల రహస్య భేటీ జరిగింది. దళితబంధు లబ్దిదారుల ఎంపికలో సొంత పార్టీ కార్యకర్తలను.. పక్కన పెట్టి కాంగ్రెస్ కార్యకర్తలను ఎంపిక చేశారని ఆవేదన చేశారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సత్యవతి రాథోడ్ వైఖరిపై జెడ్పీటీసీలు, మండల అధ్యక్షులు మండిపడ్డారు.వారి పదువులకు, పార్టీకి సామూహికంగా రాజీనామాలు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. మంత్రి సత్యవతి రాథోడ్ వైఖరిపై పార్టీ అధిష్ఠానానికి జెడ్పీటీసీలు, మండల అధ్యక్షులు లేఖ రాశారు. మంత్రి సత్యవతి రాథోడ్ అభివృద్ధికి నిధులు కూడా సరిగా ఇవ్వడం లేదని జెడ్పీటీసీలు, మండల అధ్యక్షులు ఆవేదన వ్యక్తం చేశారు.

టీఆర్ఎస్ అంటే తెలంగాణ రాబందుల సమితి: డికె అరుణ

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 9 (అక్షర వెలుగు): ప్రజలను మోసం చేసే పార్టీ టీఆర్ఎస్ అని బీజేపీ నేత డీకే అరుణ మండిపడ్డారు. టీఆర్ఎస్ అంటే తెలంగాణ రాబందుల సమితి అని ప్రజలు విమర్శిస్తున్నారని ఆమె చెప్పారు. సెంటిమెంట్ రెచ్చగొట్టి పబ్బం గడుపుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీఆర్ఎస్ దొంగ దీక్షలకు ప్రజలు నవ్వుకుంటున్నారని విమర్శించారు.

ధాన్యం కొనుగోళ్లపై కేంద్ర, రాష్ట్రాలు నాటకాలు: యాష్కీ

హైదరాబాద్, ఏప్రిల్ 9 (అక్షర వెలుగు): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణ రైతులతో ఆటలాడుకుంటు న్నాయని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ ఆరోపించారు. తాము పండించిన ధాన్యాన్ని కొనేవారు లేక, దిక్కుతోచని స్థితిలో రైతులుకొట్టు మిట్టాడుతున్నరని అన్నారు. కానీ కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని టీఆర్ఎస్ ప్రభుత్వాలు రైతులను పట్టించుకోకుండా పోట్లాడుకుంటున్నాయని అన్నారు. ఏపీ, కర్ణాటకలో లేనిదాన్ని సమస్య తెలంగాణలోని ఎందుకు వచ్చిందని ఆయన ప్రశ్నించారు. మేమే ధాన్యం కొంటాం అన్న సీఎం కేసీఆర్ ఎందుకు కొనడం లేదు మధుయాష్కీ ప్రశ్నించారు. తెలంగాణ గవర్నర్ పై రాష్ట్ర ప్రభుత్వ వ్యాఖ్యలు సరికాదని మధుయాష్కీ పేర్కొన్నారు.

ఉచిత హామీలను నియంత్రించలేం

తేల్చిచెప్పిన ఎన్నికల సంఘం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9 (అక్షర వెలుగు): రాజకీయ పార్టీలు ఇచ్చే ఉచిత హామీలపై నిర్ణయం తీసుకునే అధికారం తమకు లేదని ఎన్నికల సంఘం తేల్చి చెప్పింది. సుప్రీంకోర్టులో జరిగిన ఓ పిల్ విచారణ సమయంలో ఈసీ ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. ఉచిత హామీలపై రాజకీయ పార్టీలను నియంత్రించేందుకు చేసే మిగతా 2ప

కలుషితనీటి బాధితుల సంఖ్య 76కు చేరిక

లంగర్‌హౌజ్‌లోనూ కలుషిత నీరు వస్తోందని ఫిర్యాదు

హైదరాబాద్, ఏప్రిల్ 9 (అక్షర వెలుగు): దాపూర్ వ్దదెర బస్తీ కలుషిత నీటి బాధితుల సంఖ్య పెరుగుతోంది. బాధితుల సంఖ్య 76కి చేరింది. బాధితులకు మిగతా 2ప

సిజేరియన్ డెలివరీలు తగ్గాలి

తల్లిపాల ప్రాధాన్యం వివరించాలి

ఆశా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రచారం చేయాలి

ఆశాలకు మంత్రిహరీష్ రావు సూచన

సిద్దిపేట,ఏప్రిల్9(ఆర్ఎన్ఎ): వైద్యారోగ్య పరిరక్షణలో దేశంలోనే తెలంగాణ మూడోస్థానంలో ఉందని మంత్రి హరీశ్‌రావు వెల్లడించారు. రాష్ట్రంలో 62శాతం సిజేరియన్లు జరగడం బాధాకరమని మంత్రి పేర్కొన్నారు. పెద్ద దేశాల్లో 80 శాతం నార్మల్ డెలివరీలు అవుతున్నాయని చెప్పారు. కర్ణాటకలో 24 శాతం, మహారాష్ట్రలో 28శాతం సీ సెక్షన్ ఆపరేషన్లు జరుగుతుండగా..తెలంగాణలో 62శాతంగా ఉండడం విచారకరమన్నారు. ఆపరేషన్లతో భవిష్యత్‌లో చాలా ఇబ్బందులు వచ్చే అవకాశముందన్నారు. మొదటి గంటలో ముర్రు పాలు అమృతంతో సమానమని, ముర్రుపాలు అందక చిన్న పిల్లలు పుట్టిన పది రోజులపాటు సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. ఇవన్నీ ఆశా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో వివరించాలని, ముర్రుపాల గురించి ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని విపంచి ఆడిటోరియంలో శనివారం ఆశా కార్యకర్తలకు మొబైల్ ఫోన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, జడ్పీ చైర్మన్ రోజాశర్మతోకలిసి పాల్గొన్నారు. డాక్టర్ అవతారమెత్తి ఆశా కార్యకర్తలకు మంత్రి హరీశ్‌రావు మార్గనిర్దేశం చేశారు. 27 వేల మంది ఆశ కార్యకర్తలు బలోపేతమైతే మిగతా 2ప

డ్రగ్స్‌పై సమాచారం ఉంటే అందించాలి: డిసిపి

హైదరాబాద్, ఏప్రిల్ 9 (అక్షర వెలుగు): ప్రమాద భరితమైన డ్రగ్స్‌పై అవగాహన కల్పించుకోవాలని, ఎక్కడైన డ్రగ్స్ విషయం తెలిస్తే హెల్ప్ లైన్ నెం.9492099100కు దయచేసి సమాచారం అందించాలని మాదాపూర్ డీసీపీ శిల్పవల్లి సూచించారు. బాచుపల్లిలోని సిల్వర్ ఓక్స్ పాఠశాలలో శుక్రవారం డ్రగ్ నిషేధిత క్యాంపస్ పేరుతో విద్యార్థులకు డ్రగ్స్ నిషేధంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా వచ్చిన డీసీపీ మాట్లాడుతూ డ్రగ్స్‌కు అలవాటు పడితే జీవితాంతం అది వ్యక్తి గతమైన అలవాటుగా మారుతుందని, సమాజంపై కూడా ప్రభావం చూపుతుందన్నారు. ఆత్మవిశ్వాసంతో దాన్ని నిరోధించుకోవలసిన అవసరం ఉందని, అందుకు తగిన సూచనలను చేశారు

ఆత్యాధునిక అంధేరాప్రదేశ్!

ఉచిత పథకాలతో శ్రీలంక ఎలా దెబ్బతిందో చూస్తున్న మనం..ఇంకా అలాంటి వాటి కోసం కక్కుర్తి పడుతున్న రాజకీయనేతల కారణంగా అభివృద్ధి కుంటుపడుతోంది. అభివృద్ధ్ఇ చేయడం ద్వారా సంపద సృష్టించి ప్రజలను స్వయం సమృద్ధిగా బతికేలా చేయాల్సిన నేతలు ప్రభుత్వ ఖాజానాను కొల్లగొట్టి దోచిపెడుతున్నారు. డబ్బుల పందేరం వల్ల అభివృద్ధి ఆగిపోయి..రాష్ట్రం దివాళా తీస్తున్నా పట్టించుకోని నేతల కారణంగా అన్నిరంగాల్లో వైఫల్యాలను చూస్తున్నాం. ప్రజలకు మేలు చేసే పనులు చేసి ప్రజల మనస్సులో చిరస్థాయిగా నిలవాల్సిన నేతలు పథకాల పేరుతో ప్రజలను ఓటు బ్యాంకుగా తయారు చేసు కుంటున్నారు. ఇప్పటికే కరోనాతో ఉత్పత్తి తగ్గి ఇబ్బందులు పడుతున్న చిన్న పరిశ్రమలు కరెంట్ కోతలతో మూసపడే ప్రమాదం ఏర్పడింది. విద్యుత్ ఛార్జీలను పెంచనని వాగ్దానం చేసి, అధికారంలోకి వచ్చిన జగన్ ఎడాపెడా ఛార్జీలు పెంచారు. అయినా విద్యుత్ సరఫరా ఉండదు. తాజాగా ప్రకటించిన పవర్ హాలీడేతో పరిశ్రమలకు కొత్త చిక్కులు తప్పేలా లేవు. చిన్న పరిశ్రమలు మూతపడే ప్రమాదం ఏర్పడింది. పూర్తిస్థాయిలో విద్యుత్ సరఫరా చేసే అవకాశాలు లేకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా అప్రకటిత విద్యుత్ కోతలు అమలవుతున్నాయి. నిజానికి తెలంగాణ విద్యుత్ విధానం దేశవ్యాప్తంగా అవసరం. విద్యుత్ కోసం ఎంతయినా ఖర్చు చేయాలి. కానీ ఎన్ని కుటుంబాలకు నగదు బదిలీ చేశామన్నది కాదు. ప్రభుత్వ విధానాలతో అరకొరగా ఉత్పత్తి సాధిస్తున్న చిన్నతరహా పరిశ్రమలకు తాజా కరెంట్ కోతలు మరింత ప్రమాద కరంగా మారింది. అసలే ఎండాకాలం కావడంతో ప్రజలు నానాయాతన పడుతున్నారు. విద్యుత్ కోతల కారణంగా..సరఫరా నిలిపి వేయడంతో ప్రత్యామ్నాయ జనరేటర్ల సదుపాయలు లేని చిన్న పరిశ్రమలు మూతపడడం ఖాయంగా కనిపిస్తోంది. కరెంట్ కోతల కారణంగా ఆయా పరిశ్రమల్లో ఉపాధి పొందుతున్న కార్మికులు రోడ్డున పడనున్నారు. సాయంత్రం 6గంటల లోపు మాత్రమే చిన్నపరిశ్రమలను నిర్వహించుకోవాలని విద్యుత్‌శాఖ పరిశ్రమల యాజమాన్యాలకు సూచించింది. విద్యుత్ డిమాండ్ దృష్ట్యా ప్రైవేట్ సంస్థల్లోను, పెద్దపెద్ద షాపింగ్ మాల్స్‌ల్లో ఎయిర్ కండీషనర్లు 50 శాతం మాత్రమే వినియోగించు కోవాలన్న ఆంక్షలవల్ల వేసవిలో వ్యాపారాలు మూతపడ నున్నాయి. నిజానికి వేసవి వచ్చే వరకు ఎంత వినియోగం ఉంటుందో లెక్కలేసీ అందుకు అనుగుణంగా ఉత్పత్తి పెంచుకోవడం లేదా..ఉత్పత్తి ఉన్న ప్రాంతాల నుంచి కొనుగోలు చేయడం లాంటి దీర్ఘకాలిక ప్రణాళికలు లేకపోవడం నాయకుడి అసమర్థతకు నిదర్శనం. కరోనా మహమ్మారితో రెండేళ్లపాటు చిన్న పరిశ్రమల్లో ఉత్పత్తులు లేక, చేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ లేక పరిశ్రమదారులు నానా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కాగా కార్మికులకు పూర్తిస్థాయిలో పనులు లేక మరో రకంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న తరుణంలో ప్రభుత్వం కోతల పేరిట ఆంక్షలు విధించడం అభివృద్ధికి విఘాతం కాక మరోటి కాదు. నిజానికి విద్యుత్ ఉంటేనే అడుగు ముందుకు పడే రోజుల్లో ఇంకా కోతలతో ఎలా నెట్టుకు వస్తారన్న వ్యూహం లేకపోవడం దారుణం.కరెంటు కోతలు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. అప్రకటిత విద్యుత్ కోతలతో ఇన్వర్టర్లకు డిమాండ్ పెరుగడంతో సామాన్యులకు తడిసి మోపెడు అవుతోంది. గత ప్రభుత్వంలో కరెంటు అప్పుడప్పుడు పోయే పరిస్థితి ఉండేది. అప్పుడు కూడా దీర్ఘకాలిక ప్రయోజనాల దృష్ట్యా పనులు జరగలేదు. విద్యుత్ నిరంతరంగా సరఫరా చేస్తున్న తెలంగాణలో అభివృద్ధి దూసుకుని పోతోంది. కానీ దీనిని చంద్రబాబు కానీ ప్రస్తుతం జగన్ కానీ అధ్యయనం చేయడం లేదు. కరెంట్‌పై ఖర్చు అన్నది ఉత్పత్తికి, ఉపాధికి బాట వేస్తుందని గుర్తించడం లేదు. కేంద్రంలోని మోడీ కూడా దీనిని పట్టించుకోవడం లేదు. ప్రస్తుత జగన్ ప్రభుత్వ పాలనలో కరెంటు ఎప్పుడు వస్తుందో,ఎప్పుడు కోత విధిస్తారో తెలియని పరిస్థితిలో ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కష్టపడి పనిచేసి ఇంటికి చేరే రోజువారీ కూలీ నుంచి వివిధ ఉద్యోగాలు చేసే ప్రతిఒక్కరూ ఇంటి వచ్చి కంటినిండా నిద్రపోయే పరిస్థితి లేదు. రాత్రి సమయాల్లో గంటలతరబడి కోత విధించడం, తెల్లవారుజామున కూడా కొన్ని గంటలపాటు విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే పెంచిన విద్యుత్ ఛార్జీలతో కరెంట్ బిల్లులు వాతపెడుతున్నాయి. భారీగా పెరిగిన చార్జీలతో గృహ వినియోగదారులకు షాక్ తగులుతోంది. అధికారులు మాత్రం కొద్దిగా భారమవుతుందని చెబుతున్నప్పటికీ, గతనెల బిల్లు, ప్రస్తుత బిల్లు పరిశీలిస్తే భారీగా వాత పెరిగింది. చాలా మందికి షాక్ కొడుతోంది. ఈనెల 1వ తేదీ నుంచి విద్యుత్ చార్జీలు పెంచిన కారణంగా గృహవినియోగ దారులకు భారం పడనుంది. మూడు రాజధానుల పేరుతో మూడేళ్లుగా రాజధాని లేకుండా చేసిన ఘతన సిఎం జగన్‌దే. ఇప్పుడు ఎడాపెడా కరెంట్ కోతలతో అన్ని వర్గాలు ఇబ్బందులు పడుతుంటే పరిశ్రమలకు పవర్ హాలిడే షాక్ తగిలించారు. పరిశ్రమలు ప్రాంతాల వారీగా వారంలో ఒక రోజు ఆపేయాలి. వారాంతం ఒకసారి మొత్తం అన్నిపోట పరిశ్రమలు మూయాల్సిందే. అంటే వారంలో ఐదు రోజులు మాత్రమే హెచ్‌టీ వాడకందారులకు అనుమతి ఉంటుంది. ప్రస్తుతం రెండు వారాలు ఇదే పరిస్థితి కొనసాగుతుంది. ఇప్పటికే అనధికార కోతలతో ఇళ్లలో సామాన్యులతో పాటు చిన్న పరిశ్రమలు, దుకాణా వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉపాధికి గండి పడింది. పరిశ్రమలకు సరఫరా నిలిచిపోతే యాజమాన్యంతో పాటు వేల మంది కార్మికుల ఉపాధికి గండమే.. మొత్తంగా ఎపి అంధకారంలోకి నెట్టివేయబడింది.

పృథ్వీరాజ్ గోనుకొండ
ఎడిటర్

పెట్రో ధరలతో వాహనదారులకు అదనపు భారం

పెరుగుతున్న ధరలతో నిత్యావసరాలపైనా ప్రభావం

హైదరాబాద్, ఏప్రిల్9(అక్షర వెలుగు): పెరిగిన పెట్రో,గ్యాస్ ధరలతో వాహనదారులు గొల్లుమంటున్నారు. తెల్లారేసరికి ఎంత పెరుగుతుందో అన్న ఆందోళనలో ఉన్నారు. ఇటీవల పెరిగిన ధరలతో ఒక్కో వాహనదారుడిపై కనీసం 300 వరకు అదనపు భారం పడుతుందని అంచనా వేస్తున్నారు. ఇవి కాక రవాణారంగంపై పెరుగుదల ప్రభావం పడుతోంది. దీంతో నిత్యావసర ధలరు విపరీతంగా పెరిగాయి. గతంలో మహా అయితే ఏడాదిలో రెండుసార్లు ఇంధనం ధరలు పెరిగేవి. ఇప్పుడేమో తెల్లవారితే ధరల్లో మార్పు కనిపిస్తోంది. అప్పట్లో ధరల పెరుగుదల తెలుసుకుని వినియోగదారులు ముందుగానే పెట్రోల్, డీజల్ పోయించుకునేవారు. ఇప్పుడు ముందు రోజు పెట్రోల్ పోయించుకున్న ధరకు, మరుసటి రోజుకు గమనిస్తే మనకు తెలియకుండానే పైసల్లో పెరుగుతోంది. ఈ పైసలే.. రోజుల వ్యవధిలో రూపాయిల్లోకి చేరుతున్నాయి. రెండేళ్ల కిందట రూ.75.12ప్రతి ఇంటికీ ఓ ద్విచక్ర వాహనం తప్పనిసరైంది. పెట్రోల్ నిత్యావసర సరుకులా మారింది. ఈ క్రమంలో పెరుగుతున్న ధరలు భారంగా మారుతున్నాయి. 2020 ఏప్రిల్‌లో లీటరు పెట్రోల్ ధర రూ.75.12 ఉండగా.. నేడు రూ.121.24కు చేరింది. నాడు రూ.68.94గా ఉన్న డీజల్.. ఇప్పుడు రూ.106.77కు పెరిగింది. అంటే లీటరు పెట్రోల్‌పై సుమారు రూ.46, డీజల్‌పై రూ.37.83 పెరిగింది. గతేడాది దీపావళి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ మీద రూ.5, డీజల్ మీద రూ.10 తగ్గించింది. లేకుంటే ఈ ధరలు మరింత ఎక్కువగా ఉండేవి. వారం కిందట, అంటే మార్చి 3వ తేది పెట్రోల్ ధర రూ.117.30 ఉండగా.. మరునాటికి రూ.121.24కు చేరింది. డీజల్ కూడా రూ.103 నుంచి రూ.106.77కు పెరిగింది. వారం రోజుల్లోనే ఈ రెండూ సగటున రూ.4 వరకు పెరిగాయి. ఈ లెక్కన పెట్రోల్ వాడేవారి మీద నెలకు రూ.193 కోట్ల వంతున ఈ రెండేళ్లలో రూ.4632 కోట్ల భారం పడింది. డీజల్‌పైనా రూ.6264 కోట్ల అదనపు భారం మోయాల్సి వచ్చింది. ఈ వారం రోజుల్లోనే పెట్రోల్ వినియోగదారులపై రూ.3.92 కోట్లు, డీజల్‌పై రూ.6.44 కోట్ల చొప్పున రూ.10.36 కోట్ల అదనపు భారం పడటం గమనార్హం. పరోక్ష భారం కూడా ఎక్కువేపెట్రోల్, డీజల్ ధరలు రోజు వారీగా చూసినప్పుడు పెరుగుదల పైసల్లోనే కనిపిస్తోంది. ప్రత్యక్షంగా వినియోగదారుడిపై దాని ప్రభావం అంతగా కనిపించదు. కానీ, వాటి ధరల పెంపుతో రవాణా ఛార్జీలు, వస్తువుల తయారీపై భారం పడుతోంది. డీజల్ ధర పెరుగుదలతో వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ట్రాక్టరు, హార్వెస్టర్ అద్దె ధరలు పెరిగి పెట్టుబడి ఖర్చులు పెరుగుతున్నాయి. ఇవన్నీ వాహనాల్లేని వినియోగదారులపైనా భారం పడుతున్నాయి.

గవర్నర్‌కు

రాజకీయాలెందుకు?

(మొదటి పేజి తరువాయి) చేస్తోంది. తాజాగా ఈ వ్యవహారంపై స్పందించిన మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.. గవర్నర్‌కి కూడా పరిమితులు ఉంటాయని గుర్తించాలన్నారు. ప్రధాని, హోం మంత్రిని కలిసిన తర్వాత మీడియాతో మాట్లాడాల్సిన అవసరం ఏమి వచ్చిందని ప్రశ్నించారు.. మేం వరి ధాన్యం మీద పోరాటం చేస్తున్నాం.. గవర్నర్ బాధ్యతతో మాట్లాడాల్సిందిపోయి ఆరోపణలు చేస్తే ఎలా అన్నారు. రాజకీయాలు అవసరం లేదని హితవు పలికిన ఆయన.. అసలు గవర్నర్ వ్యవస్థ అవసరమే లేదంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. నాడు ఎన్టీఆర్‌ను గద్దె దించేందుకు గవర్నర్‌ను వాడుకున్నారంటూమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కామెంట్ చేశారు.. గవర్నర్ రాజకీయాలు మాట్లాడడం సరికాదన్న ఆయన.. ఉపరాష్ట్రపతి మీడియాతో మాట్లాడలేను అని చాలాసార్లు తెలిపారు.. అది ఆయన హుందాతనం అని.. ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడిపై ప్రశంసలు కురిపించారు.. వెంకయ్యనాయుడు రాజకీయ పరమైన అంశాలు మాట్లాడరు.. మా పరిధి వరకు మేము మాట్లాడుతం అని చాలా సార్లు చెప్పారని గుర్తు చేశారు. ఇక, బట్ట కాల్చి మీద వేసుడు కాదు? ధాన్యం మీరే కొంటె మైలేజ్ మీకే వస్తుంది కదా ? అని బీజేపీ నేతలను ప్రశ్నించారు.

అవసరాలకు సరిపడా పాల ఉత్పత్తికి ప్రణాళిక

పాల ఉత్పత్తి కోసం అధ్యయానికి కమిటీ

విజయా ఉత్పత్తులతో నిరుద్యోగులకు బాసల

ట్రై సైకిళ్లను పంపిణీచేసిన మంత్రి తలసాని

హైదరాబాద్,ఏప్రిల్9(ఆర్ఎన్ఎ): రాష్ట్ర అవసరాలకు సరిపడ పాలను మన రాష్ట్రంలోనే ఉత్పత్తి చేసేలా చేపట్టాల్సిన చర్యలపై అధ్యయనానికి అధికారులతో ఒక కమిటీని నియమించినట్లు రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వివరించారు. ప్రస్తుతం రాష్ట్ర అవసరాలకు సరిపడా పాలు రాష్ట్రంలో ఉత్పత్తి కాకపోవడంతో ఇతర రాష్ట్రాల నుంచి కొనుగోలు చేసుకోవాల్సి వస్తుందని తెలిపారు. వ్యవసాయం తర్వాత అత్యధిక కుటుంబాలకు పాడి పరిశ్రమరంగం జీవనాధారంగా ఉందని చెప్పారు. పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వ అనేక విధాలుగా ప్రోత్సాహకాలు అందజేస్తుందని అన్నారు. శనివారం నెక్లెస్ రోడ్లోని పీవుల్స్ ప్లాజాలో విజయ డెయిరీ ఆధ్వర్యంలో ఐస్‌క్రీమ్‌లను ప్రజలకు మరింత అందుబాటులోకి తెచ్చేందుకు 66 నూతన పుష్ కార్ట్ (ట్రై సైకిల్స్)ను మంత్రి శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. అదేవిధంగా విజయ బెట్‌లెట్ల నిర్వహకులకు 50శాతం సబ్సిడీపై ఫ్రిజ్‌లను అందజేశారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ ఆధార్ సిన్హా, డైరెక్టర్ రాంచందర్, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత, ఎమ్మెల్యే ముఠా గోపాల్, కార్పొరేటర్ విజయారెడ్డి, డెయిరీ అధికారులు మల్లికార్జున్, మల్లయ్య, అరుణ్, కామేశ్ ప్లాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం అనేక విధాలుగా ప్రోత్సాహకాలు అందజేస్తుందని పేర్కొన్నారు. విజయ డెయిరీ ఉత్పత్తులకు ఎంతో ప్రజాధరణ ఉందని, వాటిని ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు నగరంతో పాటు హైవేలు, పర్యాటక ప్రాంతాలు, ప్రధాన ఆలయాల వద్ద నూతన విక్రయశాలలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసినట్లు చెప్పారు. డెయిరీ ఐస్ క్రీంలను కూడా ప్రజలకు చేరువ చేసే ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా 250 పుష్‌కార్ట్‌లను 50శాతం సబ్సిడీతో ప్రారంభించాలని నిర్ణయించడం జరిగిందని, ముందుగా 66 మంది అర్హులకు ఈ పుష్ కార్ట్‌లను అందజేసినట్లు తెలిపారు. ఒక్కో పుష్ కార్ట్ విలువ రూ.63,050.. కాగా లబ్దిదారుడి వాటా రూ.31,525.. విజయ డెయిరీ వాటా రూ.31,525 ఉందని చెప్పారు. పుష్ కార్ట్‌లు, ఈ కార్ట్‌ల ద్వారా అనేక మంది నిరుద్యోగ యువతకు ఉపాధి లభిస్తుందని చెప్పారు. సీఎం కేసీఆర్ సహకారం, ప్రత్యేక చొరవతో ప్రభుత్వం చేపట్టిన అనేక చర్యలతో మూసివేత దశకు చేరుకున్న విజయ డెయిరీ రూ.750 కోట్ల టర్నోవర్‌కు చేరుకుందని పేర్కొన్నారు. విజయ ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని అదేస్థాయిలో ఉత్పత్తిని పెంచేందుకు రూ.250కోట్ల వ్యయంతో మెగా డెయిరీ నిర్మాణ పనులు ప్రారంభించినట్లు మంత్రి వివరించారు.

ఉచిత హామీలను నియంత్రించలేం

(మొదటి పేజి తరువాయి) ప్రయత్నం తమ అధికార పరిధిని దాటినట్లు అవుతుందని ఎన్నికల సంఘం తెలిపింది. ఉచిత హామీలు ప్రకటించే పార్టీలను రద్దు చేయాలని బీజేపీ నేత అశ్వినీ ఉపాధ్యాయ వేసిన పిటిషన్‌పై సుప్రీంలో విచారణ జరిగింది. రాష్ట్ర విధానాలను ఎన్నికల సంఘం నియంత్రించలేదని, గెలిచిన పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తర్వాత చేపట్టే నిర్ణయాలను రెగ్యులేట్ చేయలేమని ఈసీ తెలిపింది. చట్టంలో ఎటువంటి అధికారాలు లేకుండానే అలాంటి చర్యల్ని చేపట్టలేమని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఉచిత హామీలు ఇవ్వడం రాజకీయ పార్టీల విధాన నిర్ణయమని ఈసీ పేర్కొన్నది.

సిజేరియన్ డెలివరీలు తగ్గాలి

(మొదటి పేజి తరువాయి) వైద్యశాఖ బాగుంటుంద న్నారు. తెలంగాణ జ్వర సర్వే సూపర్ హిట్ అయిందని, కేంద్రసర్కారు మెచ్చుకుందని తెలిపారు. కరోనాను ఎదుర్కోవడంలో సఫలమయ్యామని హరీశ్‌రావు చెప్పారు. జనం దవాఖానకు రాకుండా ఉంటేనే ఆనందమని, ప్రజారోగ్యం బాగుండాలన్నదే మన తపనగా ఉండాలని మంత్రి హరీశ్‌రావు సూచించారు. గ్రామాల్లో ఆరోగ్య పరిరక్షకులు ఆశావర్కర్లేనని, క్షేత్రస్థాయిలో పనితీరు బాగుండాలన్నారు. పనిచేసేవారికి తమ ప్రోత్సాహం ఎప్పుడూ ఉంటుందని చెప్పారు. సిద్దిపేట జిల్లాకు చెందిన మంజుల అనే ఆశావర్కర్‌ను హైదరాబాద్‌లో సన్మానించామని గుర్తుచేశారు. మంచిగా పనిచేసే ఆశావర్కర్లను గుర్తించి, రాష్ట్ర, జిల్లా స్థాయిలో ప్రతి ఆరునెలకొకసారి సన్మానం చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో 5,500 హెల్త్ సబ్ సెంటర్లు ఉన్నాయని, వాటిలో 202 బాగా లేవని మంత్రి హరీశ్‌రావు తెలిపారు. ఆయా హెల్త్ సెంటర్ల పరిధిలో 80 శాతం ప్రైవేట్ దవాఖానలో ప్రసవాలు జరుగుతున్నాయని, ఇది చాలా బాధాకరమని పేర్కొన్నారు. ఆ సెంటర్లలోని ఆశావర్కర్లు పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. ఆదిలాబాద్ జిల్లా బోథన్‌లో అమ్మ ఒడి సమస్యలు పరిష్కరించామని హరీశ్‌రావు చెప్పారు. రాష్ట్రంలో 75శాతం గర్భిణులు ప్రసవం కోసం ప్రభుత్వ దవాఖానకే రావాలని, అప్పుడే అనుకున్న లక్ష్యం నెరవేరినట్లన్నారు. ప్రభుత్వ దవాఖానల్లో ప్రైవేట్ కంటే మెరుగైన వసతులున్నాయని, డాక్టర్ల పనితీరు బాగుందన్నారు. రాష్ట్రంలో పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించే బాధ్యత తనదేనని హరీశ్‌రావు స్పష్టంచేశారు. సీఎం కేసీఆర్ ఆశీస్సులున్నాయని, రూ. 11వేల కోట్ల బ్జడెట్ పెట్టుకున్నామని తెలిపారు. అందరూ అమ్మ ఒడి వాహనాలను వినియోగించుకునేలా చూడాలని, ప్రభుత్వ దవాఖానలో నార్మల్ డెలివరీలు పెగాలని మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. ప్రభుత్వ దవాఖానల్లో విధులు సరిగా నిర్వర్తించని వారందరిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. తల్లులను కాపాడుకునేందుకు నిబద్ధతతో పనిచేద్దామని, సిద్దిపేటలో మార్పు జరిగితే రాష్ట్రం మొత్తం ఇదేవిధానాన్ని అమలుచేద్దామన్నారు. ప్రైవేట్ దవాఖానల్లో వైద్య ఖర్చులు తగ్గించాలని, లేకుంటే లైసెన్స్ రద్దుచేస్తామని హెచ్చరికలు జారీచేశారు. త్వరలోనే దుబ్బాక, హుస్నాబాద్‌లో డయాలసిస్ సేవలు ప్రారంభిస్తామని చెప్పారు. రాబోయే రోజుల్లో రూపాయి ఖర్చు లేకుండా సిద్దిపేట ప్రభుత్వ దవాఖానలో రేడియో, కీమోథెరపీ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు

కలుషితనీటి బాధితుల సంఖ్య 76కు చేరిక

(మొదటి పేజి తరువాయి) కొండాపూర్ ఏరియా ఆస్పత్రిలో చికిత్స కొనసాగుతోంది. జనరల్ వార్డులో 42 మంది, చిల్డ్రన్ వార్డులో 34 మంది చేరారు. కొంతమందిని కాసేపట్లో డిశ్చార్జ్ చేస్తామని వైద్యులు చెబుతున్నారు. వాటర్, ఫుడ్, గాలి కాలుష్యం అయినప్పుడు ఇలాంటి లక్షణాలు ఉంటాయని సూపరింటెండెంట్ పరదాచారి తెలిపారు. జ్వరం, వాంతులు, విరేచనాలు, కడుపులో నొప్పితో బాధితులు బాధపడుతున్నారు. ఇదిలావుంటే మాదాపూర్ గుట్టల బేగంపేట్ కలుషిత నీటి ఘటన మరిచి పోకముందే.. హైదరాబాద్ నగరంలో లంగర్ హౌస్‌లో కలుషిత నీటి ఘటన వెలుగు చూస్తోంది. లంగర్ హౌస్ కాలనీలలో బాధితులు మరింత పెరుగుతున్నారు. నాలుగు నెలలుగా మురికి నీరు వస్తుందని అధికారులకు చెప్పినా జలమండలి అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఆందోళన చేస్తామంటూ కాలనీ వాసులు పిలుపునివ్వడంతో లంగర్ హౌస్‌లో మురుకు నీరు వస్తున్న కాలనీ వాసులకు మంచి నీటి సరఫరాను అధికారులు బంద్ చేశారు. కాలనీ వాసులు రోడ్డు మీద ఆందోళన చేపడుతున్నారు.

నేడు భద్రాద్రిలో సీతారామ కళ్యాణం

(మొదటి పేజి తరువాయి) సిద్ధంచేశారు. ఈ వేడుకలకు మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి, పువ్వాడ అజయ్ కుమార్ హాజరుకానున్నారు. మహాపట్టాభిషేకం వేడుకలో గవర్నర్ తమిళిసై కూడా పాల్గొంటారు. నవాహ్నిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం భద్రాద్రి దివ్యక్షేత్రంలో ధ్వజారోహణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భేరీ పూజను నేత్రపర్వంగాజరిపారు .మేళతాళాలు, వేదమంత్రాల నడుమ గరుడపటాన్ని ధ్వజస్తంభంపైఎగురవేశారు.సీతారామచంద్రస్వామి కల్యాణ సమయం ఆసన్నమవడంతో భద్రాచలం పుణ్యక్షేత్రం పూర్తి ఆధ్యాత్మిక సందడిని సంతరించుకుంది. ఇప్పటికే నవమి పనులు తుదిదశకు చేరుకోగా విద్యుత దీపాల వెలుగులు, వెదురు పందిళ్లు, చాందినీ వస్త్రాలంకరణలతో దేవస్థాన ప్రాంగణం మెరిసిపోతోంది. వేడుకకు తరలివచ్చే భక్తుల కోసం లడ్డూలు, ముత్యాల తలంబ్రాలు సిద్ధం చేశారు. కల్యాణం అనంతరం తలంబ్రాలను పంపిణీ చేసేందుకు 60 ప్రత్యేక కౌంటర్లు, లడ్డూ ప్రసాదాల విక్రయాలకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. ఆదివారం మిథిలా స్టేడియంలోని శిల్పకళాశోభితమైన కల్యాణ మండపంలో స్వామి వారి కల్యాణం జరగనుండగా.. శనివారం రాత్రి వైకుంఠ ద్వారం వద్ద శ్రీ సీతారామచంద్రస్వామి ఎదుర్కోలు ఉత్సవం సంప్రదాయబద్ధంగా నిర్వ హించేందుకు దేవస్థానం అధికారులు ఏర్పా ట్లుచేశారు. దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, కమిషనర్ అనిల్‌కుమార్.. స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. అలాగే సోమవారం జరిగే మహాపట్టాభిషేకానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.సీతారామచంద్రుల కల్యాణాన్ని తిలకించేందుకు భక్తులు భారీగా తరలొస్తున్నారు. ఏపీలోని ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాల నుంచి వందలాది మంది భక్తులు పాదయాత్రగా భద్రాద్రికి వస్తుండటం విశేషం. సాధారణ భక్తుల కోసం 3.50లక్షల చదరపు అడుగుల్లో చలువ పందిళ్లు, షామియానాలను ఏర్పాటు చేశారు.

టీఆర్ఎస్ వడ్ల రాజకీయం వెనుక మహాకుట్ర

(మొదటి పేజి తరువాయి)కమీషన్లు దండుకునేందుకు గులాబీ దండు స్కెచ్ అని, రైతులు అనివార్యంగా తక్కువ ధరకే వడ్లు విక్రయించేలా ప్లాన్ అని విమర్శించారు. అన్నదాతాలారా... కేసీఆర్ కుట్రలను ఛేదిద్దాం రండని అంటూ ఆయన పిలుపునిచ్చారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేలా కేసీఆర్ మెడలు వంచుదాం రండి.. అంటూ తెలంగాణ బీజేపీ చీఫ్ బండి సంజయ్ రైతులకు బహిరంగ లేఖ రాశారు. టీఆర్ఎస్ పార్టీ నేతలకు తగిన బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన లేఖలో పేర్కొన్నారు. కేసీఆర్ మెడలు వంచేందుకు బీజేపీ చేస్తున్న పోరాటంలో భాగస్వాములు కావాలని కోరుకుంటూ ముగిస్తున్నానని ఆయన లేఖను విడుదల చేశారు.

రెండు నెలలు తలదించుకునిచదవండి

తరవాత తల ఎత్తుకునేలా నిలబడండి

టెట్ కోచింగ్ సెంటర్ ప్రారంభోత్సవంలో హరీష్ రావు

సిద్దిపేట,ఏప్రిల్9(ఆర్ఎన్ఎ): ప్రభుత్వ ఉద్యోగాల కోసం సిద్దమవుతున్న అభ్యర్థులందరూ కష్టపడి చదవాలని, ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ముందుకు సాగాలని రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్‌రావు సూచించారు. ఈ రెండు నెలల దించిన తల ఎత్తొద్దు.. అప్పుడే మీ జీవితమంతా తల ఎత్తుకునేలా బతుకుతారని పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో టెట్‌కు సంబంధించి ఉచిత కోచింగ్ సెంటర్‌ను మంత్రి హరీశ్‌రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి భారీ స్థాయిలో టెట్ అభ్యర్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. హైదరాబాద్, ఆవనిగడ్డ కంటే ఇక్కడ అద్భుతంగా కోచింగ్ ఇచ్చేలా ప్రణాళిక రూపొందించామన్నారు. 2015లోనే కానిస్టేబుల్ ఉచిత శిక్షణ శిబిరం ఏర్పాటు చేశాం. గతంలో టెట్‌కు ఉచిత కోచింగ్ ఇచ్చాం. వెయ్యి మంది కోచింగ్ తీసుకుంటే 800 మంది అర్హత సాధించారని గుర్తు చేశారు. మీరు ఉద్యోగం సాధించినప్పుడే ఈ శిబిరానికి సార్థకత ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేందుకు రెండు నెలలు మొబైల్ ఫోన్లకు పూర్తిగా దూరంగా ఉండాలని మంత్రి హరీశ్‌రావు సూచించారు. ఇప్పటి ఉద్యోగ నియామకంలో 95శాతం స్థానికులకే అవకాశం కల్పిస్తున్నాం. అన్ని జిల్లాల్లో సమానంగా ఖాళీలు ఉండేలా చొరవ చూపాం. అందరికీ అవకాశాలు వచ్చేలా చేశామన్నారు. మీలాంటి వారి కోసమే ఉద్యోగ బదిలీలలో ప్రతిపక్ష పార్టీ నాయకులతో పడరాని మాటలు పడ్డామని తెలిపారు. ఉద్యోగాలలో ఇంటర్వ్యూల పేరిట మోసం జరుగుతుందని, మెరిటోక్రే పట్టం కట్టాలని సీఎం ఆలోచన చేశారని మంత్రి పేర్కొన్నారు.

భాషా దురభిమానం సరికాదు అమిత్ షా వ్యాఖ్యలపై కెటిఆర్ మండిపాటు

(మొదటి పేజి తరువాయి) కేటీఆర్.. భిన్నత్వంలో ఏకత్వమే మన బలం అని కేటీఆర్ పేర్కొన్నారు. మన దేశంలోని ప్రజలు ఏం తినాలో, ఏం ధరించాలో, ఎవరిని ప్రార్థించాలో, ఏ భాషా మాట్లాడాలో ప్రజల నిర్ణయానికే వదిలేయాలి. దేశంలో ఏ భాష మాట్లాడాలో దేశ ప్రజలను ఎందుకు నిర్ణయించుకోనివ్వ కూడదంటూ ప్రశ్నించారు. భాషా దురాభిమానం, ఆధిపత్యం చెలాయించడం వంటివి బూమరాంగ్ అవుతాయని కేటీఆర్ ఘాటుగా స్పందించారు. నేను మొదట భారతీయుడిని.. ఆ తర్వాతే గర్వించదగ్గ తెలుగువాడిని, తెలంగాణవాడిని అని కేటీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. నా మాతృభాష తెలుగులో నేను మాట్లాడగలను. అయినప్పటికీ ఇంగ్లీష్, హిందీతో పాటు కొంచెం ఉర్దూలో కూడా మాట్లాడగలనని కేటీఆర్ తెలిపారు. దేశంలో హిందీని మాత్రమే మాట్లాడాలి అనడం, ఇంగ్లీష్ భాషను నిషేధించడం వంటి ప్రతిపాదనలు యువతకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తాయని కేటీఆర్ పేర్కొన్నారు.

ఇక పై తెలంగాణలో డ్రగ్

ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు ఇండస్ట్రియల్ విజిట్

పెద్దపల్లి, ఏప్రిల్ 9 (అక్షర వెలుగు): శని వారం ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగం మరియు ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్ ఆధ్వర్యంలో మండలంలోని రాఘవపూర్ ట్రాన్స్పార్మర్స్ రిపేర్ సబ్స్టేషన్ లో ఎలక్ట్రికల్ విభాగంలో రెండవ సంవత్సరం మరియు మూడవ సంవత్సరం విద్యార్థులకు పవర్ ట్రాన్స్మిషన్ మరియు ట్రాన్స్పార్మర్ పై అవగాహన కల్పించడం కొరకు ఈ యొక్క కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెద్దపెల్లి ఏడీఈ సుగుణయ్య ,మరియు అసిస్టెంట్ ఇంజనీర్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ సబ్ స్టేషన్ నిఖిల్, విద్యార్థులందరికీ అవగాహన కల్పించి సబ్ స్టేషన్ మరియు ట్రాన్స్పార్మర్స్ ఏ విధంగా పనిచేస్తాయి, ఏ విధంగా పవర్ డిస్ట్రిబ్యూషన్ అవుతుంది ట్రాన్స్పార్మర్స్ బ్రేకర్ ఇతర విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ అరిఫ్ మరియు EEE విభాగం అధిపతి డాక్టర్ నటరాజన్, సీనియర్ ఉపాధ్యాయులు వంశీకృష్ణ పాల్గొన్నారు.

బీజేపి ఎమ్మెల్యే ఈటెల రాజేంధర్, ఎంపి బండి సంజయ్ పై నగర మేయర్ యాదగిరి సునిల్ రావు ఫైర్

- టీఆర్ఎస్ పై అనుచిత వాక్యలు చేసిన ఈటెల రాజేంధర్ మాటలను తీవ్రంగా ఖండిస్తున్నాం
- ధాన్యం కొనమంటూ డ్రామాలాడుతూ బీజేపి ప్రభుత్వం రైతులను మోసం చేస్తుంది
- తెలంగాణ రైతుల పట్ల కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న పార్టీ బీజేపి
- అభివృద్ధి, వ్యవసాయం పై అవగాహన లేని దద్దమ్మ ఎంపి బండి సంజయ్

కరీంనగర్, ఏప్రిల్ 9 (అక్షర వెలుగు): తెలంగాణ రాష్ట్రంలో పండించిన యాసంగి ధాన్యం కొనలేమంటూ బీజేపి ప్రభుత్వం డ్రామాలాడుతూ రైతులను నట్టేట ముంచే ప్రయత్నం చేస్తుందని టీఆర్ఎస్ పార్టీకి చెందిన నగర మేయర్ యాదగిరి సునిల్ రావు మండిపడ్డారు. కరీంనగర్ లోని ఎస్ బి ఎస్ ఫంక్షన్ హాల్ లో మీడియా సమావేశంలో మేయర్ సునిల్ రావు మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వంలో గతంలో సివిల్ సప్లై మంత్రిగా పనిచేసిన ప్రస్తుత బీజేపి ఎమ్మెల్యే ఈటేల రాజేంధర్ టీఆర్ఎస్ పార్టీ పై అనుచిత వ్యాక్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రకటించారు. రైతులను స్వలాభం కోసం వాడుకుంటూ డ్రామాలతో వారి శ్రేయస్సును పనంగా పెడుతున్నది బీజేపి పార్టీ కాదా అని ఈటెల రాజేంధర్ ను ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు వ్యవసాయం చేయడానికి రైతులు ఎన్ని కష్టాలను అనుభవించారో మీకు తెలియదా అని ప్రశ్నించారు. పంటల సాగుకు నీరు లేక, సరైన సమయానికి కరెంటు రాక పండించిన పంటకు మద్దతు ధర లబించక రైతాంగ చావులే శరణ్యం అంటు ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితి ఈటెల రాజేంధర్ మీకు తెలియదా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వత గత 8 సంవత్సరాల టీఆర్ఎస్ ప్రభుత్వ ఆయాంలో కేసిఆర్ గారి పాలనలో ప్రజలు సంతోషంగా జీవిస్తున్న పరిస్థిని కళ్లార చూస్తూ... రాజకీయ లబ్ధికోసం ఇలాంటి వాక్యలు చేయడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ దూర దృష్టితో వ్యవసాయ రంగంలో మార్పులు తెచ్చి... రైతుకు బరోసాను కల్పించి ప్రోత్సహిస్తున్న మాట వాస్తవం కాద అని ఈటెలను ప్రశ్నించారు. రైతులు సాగు చేస్తోవడానికి ప్రాజెక్టుల ద్వారా నీరందించి... 24 గంటల ఉచిత కరెంట్ ఇచ్చి, రైతు బంధు, రైతు భీమాతో ఒక బరోసాను కల్పించి పంటల సాగుకు రైతాంగాన్ని ఆదుకుంటుంటే... బీజేపి ప్రభుత్వం యాసంగి పంటను కొనమంటూ... రైతుల పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని మండి పడ్డారు. రైతులు సంతోషంగా ఉంటే వ్యవసాయ రంగం మీద ఎలాంటి అవగాహాన అనుభవంం లేని దుర దృష్ట వ్యక్తి ఎంపి బండి యంజయ్ వరి ధాన్యం వేయండి నేను కొనిపిస్తా అని రైతులను రెచ్చగొట్టి వరి వేయించి ప్రస్తుతం ఒక్క మాట కూడ మాట్లాడకుండ మొకం చాటేశారని విరుచుక పడ్డారు. తెలంగాణ ప్రభుత్వం రైతులను ప్రత్యామ్నాయ పంటలపై మల్లించే ప్రయత్నం చేస్తే బీజేపి నాయకులు కల్లబొల్లి మాటలు చెప్పి... రైతులను నట్టేట ముంచే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. మా ప్రభుత్వంతో ధాన్యం కొనిపిస్తామని రైతులకు మొసపూరిత మాటలు చెప్పి... మొకం చాటేసింది మీ బండి సంజయ్ కాదా...? దీనికి ఈటెల రాజేంధర్ సమాదానం చెప్పాలని నిలదీసారు. బాయిల్డ్ రైస్ కు డిమాండ్ లేదని కేంద్ర ప్రభుత్వం దొంగ మాటలు మాట్లాడుతుంటే...టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంకెలతో సహా బాయిల్డ్ రైస్ ను ఎన్ని రాష్ట్రాలకు ఎగుమతి చేశారో అన్న విషయాన్ని బహిర్గతం చేశారని తెలిపారు. ధాన్యం కొనమంటూ కేంద్ర ప్రభుత్వం మొండి కేసి రైతుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నది బీజేపి ప్రభుత్వం కాదా దీనికి ఈటెల సమాదానం చెప్పాలని ప్రశ్నించారు. తెలంగాణ రైతుల పై బీజేపి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం విచారకరం అన్నారు. దేశ వ్యాప్తంగా పన్నుల వసూళ్ళలో అంచనాకు మించి 27 లక్షల కోట్ల రూ. రాబడి వచ్చిన...రైతులు పండించిన పంటను కొనకపోవడం బీజేపి మోసపూరిత చర్యకు నిదర్శనం అన్నారు. పండించిన ధాన్యం కొనాలనే ధ్యాస కేంద్ర ప్రభుత్వానికి లేదా...? ఈటెల సమాదానం చెప్పాలని ప్రశ్నించారు. ప్రభుత్వంలో భాధ్యత యుతమైన హోదాలో ఉన్న ఎంపి బండి సంజయ్ నీకు దమ్మ ధైర్యం లేనప్పుడు ధాన్యం కొనుగోలు చేయిస్తా అని దొంగ మాటలు మాట్లడావని ప్రశ్నించారు. రాష్ట్రంలో నిరసనలు, ధర్నాలు జరుగుతున్న ఒక్క మాట కూడ రైతుల పక్షాన బండి సంజయ్ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ఇప్పటైకా ప్రజలు బీజేపి చేస్తున్న దొంగ డ్రామాలను గమనించాలని పిలుపు నిచ్చారు. రైతు పక్షపాతి పార్టీగా టీఆర్ఎస్ ఉంటే... రైతులను మోసం చేసే పార్టీగా వారి నడ్డి విరిచే పార్టీగా బీజేపి పార్టి ఉందని ద్వజమెత్తారు. అభివృద్ధి వ్యవసాయం పై అవగాహాన లేకుండా... రైతుల పై ప్రేమ లేకుండా ఏమీ తెలియని దద్దమ్మ కరీంనగర్ ఎంపిగా ఉండటం దురదృష్టకరమని అన్నారు. గత మూడు సంవత్సరాల నుండి జిల్లా అభివృద్ధి కోసం ఒక్క రూ. కూడ తేకుండ బూటకపు మాటలతో రాజకీయ పబ్బం గడుపుతున్నారు

SRR లో జాతీయ అవగాహన సదస్సు

కరీంనగర్, ఏప్రిల్ 9 (అక్షర వెలుగు): SRRకళాశాలలో పరిశోధన పద్ధతులపై జాతీయ అవగాహన సదస్సు స్థానిక SRR ప్రభుత్వ డిగ్రీ కళాశాల కరీంనగర్ నందు ఏప్రిల్ 11,12 తేదీలలో పరిశోధన పద్ధతులపై జాతీయ అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కల్వకుంట్ల రామకృష్ణ తెలియజేశారు. ఈ సదస్సు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొ. S.మల్లేష్ , రిజిస్ట్రార్ Dr.M. వరప్రసాద్ గారు, డైరెక్టర్ అకాడమిక్ ఆడిట్ సెల్ S U Dr.V. రమేశ్ , ఉన్నత విద్యాశాఖ కమీషనర్ శ్రీ.నవీన్ మిట్టల్ గారు హాజరు కానున్నారు. ఈ సదస్సులో ముఖ్య వక్తలుగా ప్రొ.కె.బైరప్ప, ప్రో. VC,ACN యూనివర్సిటీ, కర్ణాటక, Prof.G. ఉమామహేశ్వర రావు C U కేరళ, Prof.B.s Ex.Pro.VC,UOH, హైదరాబాద్,Dr.D.T. చారి AGO, ఉన్నత విద్యా శాఖ మరియు Dr.K Asso. Prof. VV, కాలేజ్ హైదరాబాద్ లు పాల్గొననున్నారు. కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అధిక సంఖ్యలో అధ్యాపకులు మరియు పరిశోధనా విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలి అని కళాశాల ప్రిన్సిపాల్ కోరారు.

కోదండ రామాలయంలో విగ్రహ ప్రతిష్ఠ.. కళ్యాణ మహోత్సవానికి హాజరైన ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి



కరీంనగర్, ఏప్రిల్ 9 (అక్షర వెలుగు): నగరంలోని తీగలగుట్టపల్లిలో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండ రామ స్వామి ఆలయంలో స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ.. కళ్యాణ మహోత్సవానికి శనివారం కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి లు హాజరయ్యారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ నిర్మాణానికి అద్భుతమైన డిజైన్ ను రూపొందించిన మురుగన్ అనే ఆర్కిటెక్చర్ ఇంజనీరును ఎమ్మెల్సీ అభినందించారు. ఆలయ నిర్వహణ, కార్యక్రమం ఆహ్వాన కమిటీ సభ్యులు మూల రవీందర్ రెడ్డి, కాసెట్టి శ్రీనివాస్, పురుమల్ల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు వైద్యుల అంజన్ కుమార్తదితరులు పాల్గొన్నారు.

జేఏసీ ఆధ్వర్యంలో బుర్ర శ్రీనివాస్ సంతాప సభ

బుర్ర శ్రీనివాస్ కుటుంబాన్ని సింగరేణి యాజమాన్యం ఆదుకోవాలి జేఏసీ నాయకుల విజ్ఞప్తి

భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 9 (అక్షర వెలుగు): గురువారం రాత్రి ఆకస్మికంగా మృతి చెందిన సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ బుర్ర శ్రీనివాస్ సంతాప సభ ను శనివారం ఉదయం సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. శ్రీనివాస్ మృతికి సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించి ఆయనకు నివాళులు అర్పించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శ్రీనివాస్ కుటుంబాన్ని సింగరేణి యాజమాన్యమే ఆదుకోవాలని దీనికై ఏరియా యాజమాన్యం ప్రత్యేక చొరవ చూపాలని వారు మరోసారి గుర్తు చేశారు సెక్యూరిటీ విభాగం అధికారులు కూడా శ్రీనివాస్ కుటుంబానికి న్యాయం జరిగేలా కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఐ.ఎఫ్.టి.యు నుండి మిడి దొడ్ల నాగేశ్వరరావు పెనుగొండ నాగార్జున, ఐ ఎన్ టి యు సి వెలగపల్లి జాన్, ఏ ఐ టి యు సి తోట రమేష్, సిఐటియు గద్దల శ్రీనివాసరావు ఐ.ఎఫ్.టి.యు ఎండీ గౌస్ సెక్యూరిటీ జూనియర్ ఇన్ స్పెక్టర్ కృష్ణ మరియు సిబ్బంది ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు.

ఎస్ ఐ కానిస్టేబుల్ అభ్యర్థులకు ఉచిత శిక్షణ రాతపరీక్ష



కరీంనగర్, ఏప్రిల్ 9 (అక్షర వెలుగు): ఎస్సై, పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల ఎంపికలో భాగంగా ఆసక్తి ఉన్న అభ్యర్థులకు సుదిశ పేరిట రాష్ట్ర పోలీసు శాఖ నిర్వహించనున్న ఉచిత శిక్షణకు కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ కళాశాల లో అర్హత పరీక్ష శనివారం నాడు నిర్వహించడం జరిగింది. ఇందుకు 4225 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 3987 మంది హాజరయ్యారు. ఈ అర్హత పరీక్షలో ఎంపికైన అభ్యర్థులకు ప్రిలిమ్స్, మెయిన్స్ తోపాటు శారీరక సామర్థ్య పరీక్షల్లో శిక్షణ ఇవ్వనున్నారు. పిటిసి ప్రిన్సిపాల్ వి సునీతా మోహన్ ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ అర్హత పరీక్ష జరిగింది. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు రవి, శ్రీనివాస్,కాశయ్య, గంగాధర్, ఆర్ఐలు సంపత్, శేఖర్, శ్రీనివాస్, త్రిముఖ్ తదితరులు పాల్గొన్నారు.

రేగా విష్ణు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసిన పినపాక ఎమ్మెల్యే

భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 9 (అక్షర వెలుగు): శనివారం అశ్వాపురం మండలం మను బోతుల గూడెం, వేములూరు గ్రామాలకు చెందిన స్థానికులు గత కొన్ని రోజుల క్రితం ఒక రోడ్డు ప్రమాదంలో ప్రమాదవశాత్తు 28 మందికి గాయాలు కావడంతో ఇంటి దగ్గర ఉన్న వారిని పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకొని ఒక్కొక్క కుటుం బానికి 5000 వేల రూపాయల చొప్పున, అదేవిధంగా క్వింటా బియ్యం వితరణగా మొత్తం లక్షా 40 వేల రూపాయలను చెక్కు నగదు రూపంలో మరియు అదే విధంగా 28 క్వింటాల బియ్యంను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు శనివారం నాడు బాధితులకు అందజేసి భరోసా ఇచ్చారు.

సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలు, పాఠశాలలకు సన్నబియ్యం పంపిణీ

- ♦దొడ్డు బియ్యం అనే వార్తలు పూర్తిగా అవాస్తవం
- ♦ఎంఈవోలు,హాస్టల్ ఇంచార్జీల క్వాలిటీ చెక్ రిఫోర్టు తర్వాతే గోడౌన్ల నుండి బియ్యం సరఫరా
- ♦కొత్త సన్నబియ్యం వల్ల ఇబ్బందులుంటే పాత సన్నబియ్యం అందిస్తాం
- ♦విద్యాలయాలకు దొడ్డుబియ్యం ఆరోపణలపై స్పందించిన పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్, ఏప్రిల్ 9 (అక్షర వెలుగు): వార్తాపత్రికల్లో వచ్చినటువంటి "గురుకులాలకు దొడ్డు బియ్యమే" అనే వార్త పూర్తిగా అవాస్తవం అని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు.. ఈరోజు పత్రికా ప్రకటన విడుదల చేస్తూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నుంచీ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం దాదాపు ప్రతినెల పాఠశాలలకు 3000 మెట్రిక్ టన్నులు, సంక్షేమ హస్టల్లకు మరియు గురుకులాలకు 14,000 మెట్రిక్ టన్నుల సన్నబియ్యాన్నే పంపిణీ చేస్తున్నామన్నారు. పాఠశాలల నిర్వాహకులు, ఎంఈవోలు, హాస్టల్ ఇంచార్జిల సమక్షంలోనే గోడౌన్లలో బియ్యం క్వాలిటీ చెకింగ్ చేసిన తర్వాతే ఆయా విద్యాలయాలకు బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. రాష్ట్రం లోని కొన్ని ప్రాంతాల్లో హాస్టళ్లలో అన్నం ముద్దగా అవుతుందని వచ్చిన రిపోర్ట్స్ పై డిఫార్మెంట్ ద్వారా తనిఖీ చేసి ఆ కొత్త సన్న బియ్యాన్ని పాత సన్న బియ్యం తో రిప్లేస్ చేయడం జరుగుతుందన్నారు.

బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

గండీడ్, ఏప్రిల్ 9 (అక్షర వెలుగు): మండల పరిధిలోని జానం పల్లి సర్పంచ్ భూదేవి మరణించడంతో వారి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం నింపిన పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి. పరామర్శించిన వారిలో గండిడ్ మండల ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సీతారాముల కళ్యాణం సందర్భంగా అన్నదాన కార్యక్రమం

ఆడాల వరలక్ష్మి గణేష్

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 9 (అక్షర వెలుగు): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని యాచారం మండల పరిధిలోని మేడిపల్లి హనుమాన్ దేవాలయంలో సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆడాల వరలక్ష్మి గణేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీతారాముల కళ్యాణం చూడడానికి వచ్చే భక్తులు ప్రతి ఒక్కరు కరోన నియమ నిబంధనలు పాటిస్తూ, అంగరంగ వైభవంగా జరగబోయే కళ్యాణి చూసి జన్మ ధన్యం చేసుకోవాలని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని తెలిపారు.

గిరిజనులకు వెంటనే 6 నుండి 12 శాతానికి రిజర్వేషన్లు పెంచాలి

గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు రాథోడ్ శ్రీనివాస్ నాయక్

వికారాబాద్, ఏప్రిల్ 9 (అక్షర వెలుగు): తెలంగాణ రాష్ట్రంలోని జనాభా ప్రతిపాదన గిరిజనులు 12 శాతం ఉన్నందున ఇందులో భాగంగా ఆరు శాతం మాత్రమే రిజర్వేషన్ ఇస్తున్నారు. అది కూడా నాలుగు శాతం ఉండగా గతంలో లో నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రెండు శాతం రిజర్వేషన్ పెంచగా. తర్వాత నుండి ఇప్పటివరకు అనేక ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ గిరిజనులకు మాత్రం రిజర్వేషన్ గురించి ఎన్నికలు వచ్చినప్పుడు హామీలు ఇవ్వడం తప్ప అమలు చేయడం శూన్యం మొన్న జరిగిన పార్లమెంటు సమావేశంలో అడిగినప్పుడు గిరిజనుల రిజర్వేషన్ గురించి ఇలాంటి ప్రస్తావన రాలేదని స్పష్టంగా తెలియజేశారు. దీన్ని బట్టి రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులపై ఎలా వ్యవహరిస్తుందో కళ్ళముందే కనిపిస్తుందని గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గిరిజనులకు 6 నుండి 12 శాతం రిజర్వేషన్ పెంచాలి లేనియెడల గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రమంతటా ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామని వచ్చే ఎన్నికల్లో టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్ద దింపుతామని పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు

పండుగలు శాంతియుతంగా జరుపుకోవాలి

పరిగి డిఎస్పీ శ్రీనివాస్ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్

వికారాబాద్, ఏప్రిల్ 9 (అక్షర వెలుగు): పరిగి డిఎస్పీ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శాంతియుత పండుగలు కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిగి డిఎస్పి శ్రీనివాస్,మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ మాట్లాడుతూ శ్రీరామ నవమి, హనుమాన్ జయంతి, రంజాన్, గుడ్ ఫ్రైడే పర్వదినాలను పురస్కరించుకొని ప్రతి ఒక్కరు కులమతాలకు అతీతంగా శాంతియుతంగా పండగలు జరుపుకోవాలని, ఎలాంటి కులమత భేదాలకు దరిచేరకుండా ప్రతి ఒక్కరూ శాంతియుతంగా పండగలు జరుపుకోవాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ శ్రీనివాస్, సిఐ వెంకట రామయ్య, ఎస్ఐ విఠల్ రెడ్డి, ఎంపీపీ అరవింద్ రావు మార్కెట్ చైర్మన్ సురేందర్ మాజీ సర్పంచ్ పార్థ సారధి పంతులు పెద్దలు పాషా, మోహిజ్, పెంటయ్య గుప్తా ముకుంద నాగేశ్వర్, ప్రజాప్రతినిధులు కౌన్సిలర్స్ యువకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి హరీశ్ రావు చేతుల మీదుగా ఆశా కార్యకర్తలకు మొబైల్ ఫోన్లు పంపిణీ

సిద్దిపేట,ఏప్రిల్ 9 (అక్షర వెలుగు): జిల్లా కేంద్రమైన విపంచి ఆడిటోరియంలో కార్యక్రమంలో డాక్టర్ అవతారమెత్తి ఆశా కార్యకర్తలకు మంత్రి హరీశ్ రావు మార్గనిర్దేశం 27 వేల మంది ఆశ కార్యకర్తలుగా మీరు బలోపేతమైతే వైద్య శాఖ బాగుంటుంది. ఇంటింటికి జ్వర సర్వే చేశాం. కేంద్రం మెచ్చుకుంది. అందరికీ మనమే ఆదర్శం జ్వర సర్వే సూపర్ హిట్.కరోనా రాక ముందే కోటి కిట్స్ అందుబాటులో పెట్టుకుని, 2 కోట్ల టెస్టింగ్ కిట్స్ పెట్టుకున్నాం. నా ఆలోచనలు పంచుకోవాలని, ఉందని డాక్టర్ అవతరమెత్తి వైద్య అంశాలు ఒక్కొక్కటిగా చెబుతూ.. వైద్య రంగంలో చాలా వసతులు తేవాలని దిశానిర్దేశం చేశారు. జనం ఆసుపత్రికి రాకుండా ఉంటేనే ఆనందం. ప్రజారోగ్యం బాగుండాలన్నదే మన తపనగా ఉండాలి. క్షేత్ర స్థాయిలో పని బాగుండాలి. గ్రామాల్లో ఆరోగ్య పరిరక్షకులు మీరే. గ్రామ ప్రజలకు మీరే బాధ్యులు. మీరే బాధ్యత ఉండాలి. జిల్లాకు చెందిన మంజుల ఆశ వర్కర్ ను హైదరాబాద్ లో సన్మానించామని, పనిచేసే వారికి ప్రోత్సహం ఉంటుందని, రాష్ట్ర, జిల్లా స్థాయిలో ప్రతి ఆరు నెలల ఒకసారి గౌరవం ఉంటుందని పనిలో పోటీ పడాలని ఆశాలకు పిలుపు. రాష్ట్రంలో 5500 హెల్త్ సబ్ సెంటర్లు ఉన్నాయని, వాటిలో 202 బాగా లేవని, వాటి పరిధిలో 80 శాతం ప్రయివేటు ఆసుపత్రిలో ప్రసవాలు చాలా బాధాకరమని పద్ధతి మార్చుకోవాలని ఆశాలకు సూచన. ఆదిలాబాద్ జిల్లా బోథన్ అమ్మవడి సమస్యలు పరిష్కారం చేసాం. క్షేత్ర స్థాయిలో మాట్లాడం వల్ల సమస్యలు నా దృష్టికి వస్తాయి. సిద్దిపేటలో 40 శాతం ప్రయివేటు వెళ్లడం బాధగా ఉంది. ఎవరి పరిధిలో ప్రయివేటు ఆసుపత్రికి ప్రసవం వెళ్లడం పై ఆరా తీస్తున్నాం. లోపాన్ని సరిద్దిదేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయం. 75 శాతం గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రికి ప్రసవం కోసం రావాలి. అప్పుడే అనుకున్న లక్ష్యం సాధించినట్టు. ప్రభుత్వ ఆసుపత్రిలో భోజన వసతి ఉంది. ప్రాథమిక ఆసుపత్రి సిబ్బంది చిత్తశుద్ధితో పని చేయాలి. డాక్టర్లు పని విధానంలో మార్పు తెద్దాం. లోపం సరిద్దిదుకుని వైద్య రంగం మార్చుదాం. ప్రయివేటు కంటే మెరుగ్గా ప్రభుత్వ ఆసుపత్రిలో వసతులు, డాక్టర్ పనితీరు బాగుంది. తెలంగాణ రాక ముందు 30 శాతం ఇప్పుడు 60 శాతం పెరిగింది ఇంకొంచెం కష్ట పడదాం మార్పు సాధిద్దాం. రాష్ట్రంలో పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించే బాధ్యత నాది. సీఎం కేసీఆర్ ఆశీస్సులు ఉన్నాయని, 11వేల కోట్లు బడ్జెట్ పెట్టామని.. జవాబుదారీ తనం పెంచుదామని ఆశాలకు పిలుపు. తెలంగాణ సీ సెక్షన్ ఆపరేషన్లు సంఖ్య బాధ అనిపిస్తుంది. మూలం తెలుసుకునే ప్రయత్నం చేసి మారుద్దాం. రాష్ట్రంలో 62 శాతం పెద్ద ఆపరేషన్లు జరుగుతున్నాయని, పెద్ద దేశాల్లో 80 శాతం నార్మల్ డెలివరీలు అవుతున్నాయని, కర్నాటకలో 24 శాతం, మహారాష్ట్రలో 28, తెలంగాణలో 62 ఉదన్నారు. ఆపరేషన్లతో భవిష్యత్ లో చాలా ఇబ్బందులు వచ్చే అవకాశం ఉందని, మొదటి గంటలో ముర్రు పాలు అమృతంతో సమానమని, రోగ నిరోధక శక్తి అందక చిన్న పిల్లలు పుట్టిన పది రోజుల పాటు సమస్యలు ఎదుర్కొంటున్నారని ఇవన్నీ ఆశాలు క్షేత్రస్థాయిలో వివరించాలని, ముర్రు పాలు గురించి ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో 34 శాతం తల్లీ పాలకు మొదటి గంటలో దూరం అవుతున్నారని, తల్లిపాలు దూరమయ్యే వారి ఆలోచన విధానంలో మార్పు తేవాల్సిన బాధ్యత మనపై ఉన్నదని గుర్తు చేశారు. అమ్మ ఓడి వాహనాలను వినియోగించుకుని ప్రభుత్వ ఆసుపత్రిలో నార్మల్ డెలివరీ పెరగాలి. ప్రయివేటు ఆసుపత్రిలో వైద్య ఖర్చులు తగ్గించాలని, లేనిచో లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరిక జారీ. ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు సరిగ్గా చేయాలని లేనిచి చర్యలు తీసుకోవాలని నిర్ణయం. అందరూ ప్రయత్నాలు చేయాలి అప్పుడే సాధ్యం. 40 ఏండ్ల నుంచి రోగం లెక్క ఉన్నదని, దాన్ని బద్దలు కొట్టాలని ఒకటి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు, నార్మల్ డెలివరీ జరగాలి. తల్లులను కాపాడుకుందాం. సిద్దిపేటలో మార్పు జరిగితే రాష్ట్రం మొత్తంగా చేద్దాం. అందుకు మీ సహకారం అవసరం. ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలు పెంచుదాం. ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలు పెంచాలి. ప్రజల్లో నమ్మకం పెంచాలి. సిద్దిపేట జిల్లాలో 11 లక్షల పరీక్షలు చేశాం. ప్రభుత్వ ఆసుపత్రిలో వసతులు కోసం నిధులు అందుబాటులో పెట్టాం. త్వరలోనే దుబ్బాక, హుస్నాబాద్ డయాలసిస్ సేవలు. కరోనా మూడో వేవ్ సు మీ సహకారంతో ఎంతో అద్భుతంగా ఎదుర్కొన్నాం. బీజేపీ పాలిత రాష్ట్రాల కంటే తెలంగాణలో ఆశా కార్యకర్తలకు ఎక్కువ వేతనాలు ఇస్తున్నాం. రోగమొస్తే నయం చేయడం కంటే రోగం రాకుండా చూసుకునే బాధ్యత మీదే. క్షేత్ర స్థాయిలో పనిచేసే ప్రజల వారధులు ఆశాకార్యకర్తలుగా మీరే. బాగా పనిచేసే వారిని

అమెరికా వారి నేషనల్ స్పేస్ సొసైటీ ప్రాజెక్ట్ లలో సత్త చాటిన శ్రీ చైతన్య

సిద్దిపేట, ఏప్రిల్ 9 (అక్షర వెలుగు): అమెరికా వారి నేషనల్ స్పేస్ సొసైటీ ఆధ్వర్యంలో నాసా స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్-2022 ఫలితాలలో సిద్దిపేటలోని శ్రీ చైతన్య బ్రాంచ్-2 విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. శ్రీ చైతన్య పాఠశాల ఏడవ తరగతి చదువుతున్న సుమంత్ రూపొందించిన ప్రాజెక్టు అంతర్జాతీయ స్థాయిలో ఎంపిక కాబడింది. ఈ సందర్భంగా సిద్దిపేట అడిషనల్ కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ విద్యార్థిని అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ వల్లంపాటి శ్రీధర్, శ్రీవిద్య, లక్ష్మణ రావు మరియు రీజినల్ ఇంచార్జీ రాజు, అకాడమిక్ జోనల్ కోఆర్డినేటర్ కృష్ణా రావు గారు, పాఠశాల ప్రిన్సిపల్ ప్రిన్సిపల్ ఎజాస్ అలీ,సునయన, జ్యోతి రెడ్డి, సి-బ్యాచ్ ఇన్చార్జ్ వంశీకృష్ణ,డీన్ రాజేంద్ర ప్రసాద్, సుమన్, అనిల్ పాల్గొన్నారు.

ఇష్టపడి చదివితే గమ్యాన్ని చేరతాం

- ఉచిత శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి.
- మొదటి నోటిఫికేషన్ పోలీస్ నోటిఫికేషన్ లే.!
- ఇక ప్రతి సంవత్సరం నియామకాల ఉద్యోగ క్యాలెండర్.
- కానిస్టేబుల్ స్వాతి మాటలు ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చాయి.
- ఉచిత పోలీసు కానిస్టేబుల్ శిక్షణ కేంద్ర ప్రారంభోత్సవంలో రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు

సిద్ధిపేట 09 ఏప్రిల్ (అక్షర వెలుగు): ఇష్టపడి చదివితే గమ్యాన్ని చేరతాం. ఖచ్చితంగా ఉద్యోగం వచ్చి తీరాల్సిందే అంటూ.. తలదించి చదివితే.. భవిష్యత్తు అంతా తల ఎత్తుకుని బతకొచ్చు. పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాలతో పాటు అన్నీ పోటీ పరీక్షలకు సిద్ధం కావాలి. పోలీసు నియామకాల పరీక్షల ఉచిత శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకుని, ఉద్యోగ అవకాశాలు సంపాదించుకోవాలని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగార్థులకు దిశానిర్దేశం చేశారు. జిల్లా కేంద్రమైన సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల పోలీసు కన్వెన్షన్ హాల్ లో శనివారం సిద్ధిపేట పోలీసు కమిషనర్ ఎన్. శ్వేతాతో కలిసి పోలీసు నియామకాల పరీక్షల నిమిత్తం ఉచిత శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ.. సిద్ధిపేట అన్ని రంగాలలో ఆదర్శంగా ఉన్నదని, ఇప్పటికే అనేక శిక్షణ కేంద్రాలను కూడా నిర్వహించిన గత జ్ఞాపకాలను గుర్తు చేశారు.రాబోయే రోజుల్లో గ్రూపు ఉద్యోగాలు కూడా శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. 17వేల కానిస్టేబుల్ ఉద్యోగాలకు త్వరలో నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని, మరో మూడు వేల కానిస్టేబుల్ ఉద్యోగాలకు కూడా ఆ తర్వాత నోటిఫికేషన్ వస్తుందని చెప్పారు. కేంద్ర రక్షణ రంగంలో కూడా 3 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని ఆ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిక్షణ తర్వాత ఫిజికల్ ట్రైనింగ్ కూడా ఇస్తారని, ఉచితంగా యువతీ, యువకులకు ట్రైనింగ్ ఇస్తున్న కోచింగ్ సెంటర్, నిర్వాహకులకు కలుపుకుని ప్రభుత్వం రూ.1.50 కోట్ల ఖర్చు భరిస్తున్నదని, ఒక్కో విద్యార్థిపై రూ.14 వేల రూపాయల వ్యయం అవుతున్నదని చెప్పుకొచ్చారు.దూర వ్యయప్రయాసలకు లోనుకాకుండా, మీకోసం చేపట్టిన ఈ శిక్షణ తరగతులకు హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పట్టుదలతో చదవాలని, ఫోన్ ద్వారా సోషల్ మీడియా పక్కన పెట్టి కోచింగ్ సెంటర్ పై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రైవేట్ కోచింగ్ సెంటర్లలో హైదరాబాదులో కూడా లేని సౌకర్యాలను సిద్దిపేట ఉచిత కోచింగ్ సెంటర్ లో కల్పిస్తున్నామని వివరించారు. కోచింగ్ సెంటర్ లను సిద్ధిపేట పోలీసు కమిషనర్ శ్వేతాతో పాటు తాము కూడా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తామని చెప్పారు. ఇక ప్రతి యేటా ఉద్యోగ క్యాలెండర్ ఉంటుందని, ఇప్పుడు విడుదలయ్యే నోటిఫికేషన్ అతిపెద్దదని, ఆ తర్వాత యేటా రెండు, మూడు వేల నోటిఫికేషన్లు మాత్రమే వచ్చే అవకాశం ఉందని చెప్పారు. జోనల్ వ్యవస్థతో లోకల్ కు 95 శాతం ఉద్యోగాలు అవకాశం వచ్చిందని తెలిపారు. సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల గ్రామానికి చెందిన స్వాతి వాళ్ళ అక్క ఇరువురు 2018 ఉచిత కోచింగ్ సెంటర్ లో ఉద్యోగం సంపాదించడం గర్వంగా ఉందని, స్వాతి మాట్లాడిన మాటలు తనలో సంతోషాన్ని, ఉత్సాహాన్ని నింపిందని చెప్పారు. స్వాతిని ఆదర్శంగా స్ఫూర్తితో మీరు తనలా ఇక్కడికి వచ్చి మీ అనుభవాలు పంచుకోవాలని కోరారు. ఈ మేరకు 2018 ఉచిత కోచింగ్ సెంటర్ లో చదివి ఉద్యోగాలు సాధించిన ఎస్ఐ జ్యోతి, కానిస్టేబుల్ స్వాతి, లక్ష్మి, లావణ్య, నవీన్ లు తమ అనుభవాలను గుర్తు చేసి, నేటి శిక్షణ కై వచ్చిన పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగార్థులలో స్ఫూర్తి నింపారు. మీకు మంచి శిక్షణ, మంచి చోట ఉండాలని జిల్లా కేంద్రమైన సిద్ధిపేట బాబు జగ్జీవన్ రామ్ హాల్, రాజగోపాల్ పేటలోని పాలిటెక్నిక్ కళాశాలలో, అలాగే గజ్వేల్ లోని మహతి ఆడిటోరియంలో మీకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, సీపీ శ్వేత ఉద్యోగం సాధనకు పట్టుదలతో చదవాలని స్ఫూర్తిని నింపారు.

శభాష్ స్వాతి.! అభినందించిన మంత్రి

స్వాతిని స్ఫూర్తితో మీరు సైతం ఉద్యోగం సాధించాలి

"పేదరికాన్ని జయించిన అక్కా చెల్లెల్లు" గా దిన పత్రికలో కథనం రావడంతో మా తల్లిదండ్రుల ముఖంలో ఆనందం కనపడిందని సభాముఖంగా పోలీసు కానిస్టేబుల్ స్వాతి చెప్పడంతో సుభికుల చప్పట్లు మోగాయి. అక్కతో పాటు శిక్షణకు వచ్చి ఉద్యోగం సాధించినట్లు.. నేను కష్టపడి కాకుండా ఇష్టపడి చదివానని ఉచిత కోచింగ్ సెంటర్ లో అన్ని సౌకర్యాలు కల్పించారని మంత్రి హరీష్ రావు కృషి ఎంతో గొప్పదని.. సగర్వంగా చెబుతున్నట్లు స్వాతి తెలిపింది. ఈ మేరకు స్ఫూర్తి నింపిన స్వాతిని అభినందించి శాలువతో మంత్రి సత్కరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, పోలీస్ కమిషనర్ శ్వేతా, సుడా చైర్మన్ రవీందర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ చింతల శ్రీనివాస్, అడిషనల్ సీపీ మహేందర్, ఏసీపి దేవా రెడ్డి, టిఆర్ఎస్ సర్పంచ్ శాఖ అధ్యక్షులు ఎద్దు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామనవమి పండుగ సందర్భంగా గణపతి పూజ, ధ్వజారోహణం

హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ వెన్ రెడ్డి రాజు సంధ్య

చౌటుప్పల్, ఏప్రిల్ 9 (అక్షర వెలుగు): చౌటుప్పల పట్టణ మున్సిపల్ పరిధిలోనిశ్రీ సీతారామచంద్ర స్వామిదేవాలయంలో మొదటి రోజు గణపతి పూజమరియు ధ్వజారోహణ పూజ, కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వెన్ రెడ్డి రాజు సంధ్య పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో రామాలయం గుడి చైర్మన్ దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం,నాయకులు తాడూరి పరమేష్, బొడిగె బాలకృష్ణ, అంతటి బాలరాజు, ఆలె నాగరాజు, కామిషెట్టి భాస్కర్, బత్తుల స్వామి, ముత్యాల ప్రభాకర్ రెడ్డి,మంచికంటి భాస్కర్, బొబ్బిళ్ళ మురళి, మునుకుంట్ల సత్యనారాయణ, చిలివెరు శ్రీశైలం,వీరమల్ల యాదయ్య, జక్కర్ది శేకర్ తదితరులు పాల్గొన్నారు.

సీతారాముల కల్యాణానికి ముస్తాబైన కోదండ రామాలయం

నాగార్జునసాగర్, ఏప్రిల్ 9 (అక్షర వెలుగు): నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ కోదండ రామాలయం లో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆది వారం జరిగే స్వామివారి కళ్యాణ మహోత్సవానికి ఏర్పాట్లు పూర్తి అయినట్లు ఆలయ అర్చకులు శ్రీపాద శాస్త్రి తెలిపారు. స్వామివారి కళ్యాణం పురస్కరించుకొని ఉదయం 10 గంటల నుండి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం మొదలవుతుంది అని స్వామివారి కల్యాణం అనంతరం అన్న సమారాధన ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని దేవాలయం అర్చకులు కోరారు.

క్షతగాత్రులను పరామర్శించిన

బిజెపి పార్టీ గిరిజన రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి కృష్ణ

ములుగు, ఏప్రిల్ 09 (అక్షర వెలుగు): మంగపేట మండల కేంద్రంలోని రమణక్క పేట రాజుపేట గ్రామాలలో క్షతగాత్రులను పరామర్శించిన తాటి కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి లోడే శ్రీనివాస్ ఆధ్వర్యంలో రామన్నక్క పేట గ్రామానికి చెందిన రిపోర్డర్ జానపట్ల జయరాజ్ మేడారం జాతర సమయంలో బైక్ ప్రమాదానికి గురై ఇంటివద్ద విశ్రాంతి తీసుకోవాలని డాక్టర్ సూచించారు ఇట్టి విషయాన్ని తెలుసుకొని వారిని పరామర్శించి ఆరోగ్య బాగోగులు తెలుసుకోని 2500రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది రాజుపేట గ్రామానికి చెందిన సోలిపురం సత్యనారాయణ చుంచుపెల్లి వద్ద ప్రమాదవశాత్తు బైక్ ప్రమాదం లో గాయపడ్డా వీరిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకోని మనోధైర్యం కల్పించారు ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు అల్లే జనార్దన్ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు మహ్మద్ యాకుబ్ పాషా దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గద్దల రఘు మైనార్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ నాగూల్ మీరా యువ మోర్చా జిల్లా కార్యదర్శి బొంబోతుల మురళి గిరిజన మోర్చా వనబంధు జిల్లా కన్వీనర్ భూక్య రతన్ సింగ్ కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడు దంతేనపెళ్ళి నరేందర్ జిల్లా నాయకులు మల్ రెడ్డి సుధాకర్ రెడ్డి మండల ఉపాధ్యక్షుడు అబ్బెరబోయిన లక్ష్మన్ గిరిజన మోర్చ మండల అధ్యక్షుడు కల్తీ రామకృష్ణ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు ఇందారపు ప్రతాప్ మండల కార్యదర్శి బట్ట సాంబశివరావు ఓబీసీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి కొత్నాల కుమార్ తిమ్మంపేట బూత్ అధ్యక్షుడు వేల్పుల తిరుపతయ్య నాయకులు మునిగాల సాయి అవుల సతీశ్ అక్కినేని రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బాబా సాహెబ్ అంబేద్కర్, జ్యోతిభా పులే, సావిత్రి భాయ్ పులే నుతన విగ్రహాలు ఆవిష్కరణ చేసిన పరిగి ఎమ్మెల్యే శ్రీ కాప్పుల మహేష్ రెడ్డి

పరిగి, ఏప్రిల్ 9 (అక్షర వెలుగు) పరిగి మున్సిపల్ పరిధిలోని తుంకుల్ గడ్డలో సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల, కళాశాలలో బాబా సాహెబ్ అంబేద్కర్, జ్యోతిభా పులే, సావిత్రి భాయ్ పులే నుతన విగ్రహ లు ఆవష్కరణ చేసిన పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశానికి దిశా నిర్దేశం చేసిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని పేర్కొన్నారు. విద్యార్థులంత వారిని ఆదర్శంగా తీసుకొని బాగా చదివి సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని ఎమ్మెల్యే విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమం లో RCO శారద, పరిగి మండల ప్రజాప్రతినిధులు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

త్రాగునీరు కోసం తల్లడిల్లుతున్న శనగకుంట

వెంటనే వాళ్ళ సమస్య పరిష్కరించాలి అంటూ సంబంధిత అధికారులను డిమాండ్ చేసిన తాటి కృష్ణ

ములుగు, ఏప్రిల్ 09 (అక్షర వెలుగు): మంగపేట మండల పరిధిలోని శనగకుంట గ్రామంలో బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి కృష్ణ ఇంటింటికి తిరిగి గ్రామస్థుల యొక్క తీవ్రమైన నీటి సమస్యను అడిగి తెలుసుకున్నారు గిరిజన గ్రామంలో తాగునీరు లేక గిరిజనులు అల్లడిపోతుంటే ప్రభుత్వ అధికారులు కనీసం స్పందించలేదు వారి సమస్యకు పరిష్కారం కోసం అధికారుల చుట్టూ తిరిగినా పట్టించుకోవడం లేదని గ్రామస్థులు వాపోయారు అని చెప్పుకొచ్చారు గిరిజనులు అన్నా గిరిజన గ్రామలన్నా ఈ ప్రభుత్వానికి చిన్నచూపు తగదని హెచ్చరించారు సత్వరమే ఈ శనగకుంట గ్రామాన్ని సంబంధిత అధికారులు సందర్శించి వారి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు మిషన్ భగీరథ పెరుచెప్పి ప్రజాసొమ్మును దోచుకున్నరు తప్పా ప్రజలకు నీటి సమస్య పరిష్కారం కాలేదన్నారు ఇలా చాలా గ్రామాలు నీటి సమస్యతో ఎన్నో కష్టాలు పడ్డారు పడుతున్నారు ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న గ్రామాలపై ఈ టీ ఆర్ ఎస్ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తోందని ఏజెన్సీ ప్రాంతంలో అభివృద్ధి పనులు కుంటుపడ్డాయని సంక్షేమ పథకాలు కూడా సరిగా అందడం లేదని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు అల్లే జనార్దన్ మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఎం.డి పాషా మైనార్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ నాగూల్ మీరా దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గద్దల రఘు మైనార్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ నాగూల్ మీరా గిరిజన మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కోరేం నర్సింహులు యువ మోర్చా జిల్లా కార్యదర్శి బొంబోతుల మురళి మండల ప్రధాన కార్యదర్శి లోడే శ్రీనివాస్ కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడు దంతేనపెళ్ళి నరేందర్ మండల ఉపాధ్యక్షుడు అబ్బెరబోయిన లక్ష్మన్ మండల కార్యదర్శి ఆక తిరుమల రావు కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు పులిశర్ల వెంకటేశ్వర్లు గిరిజన మోర్చ మండల అధ్యక్షుడు కల్తీ రామకృష్ణ ఓబీసీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి కొత్నాల కుమార్ శక్తి కేంద్రం ఇంచార్జి బొల్లికండ సాంబయ్య బూత్ అధ్యక్షుడు తాటి నాగరాజు తిమ్మంపేట బూత్ అధ్యక్షుడు వేల్పుల తిరుపతయ్య తొలెం సుధాకర్ ఏళ్ళబోయిన ఎల్లయ్య పసుల ప్రభాకర్ బొడ్డు లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పినపాక నియోజకవర్గంలో జోరుగా క్రికెట్ బెట్టింగ్

ఆర్థికంగా నష్టపోయి చిత్రవుతున్న యువత

భద్రాద్రి కొత్తగూడెం, పినపాక, ఏప్రిల్ 9 (అక్షర వెలుగు): భద్రాద్రి కొత్తగూడెం పినపాక నియోజకవర్గం లో క్రికెట్ ఈ మూడు అక్షరాలు అంటే భారతీయులకు ఎనలేని ప్రేమ,క్రికెట్ మ్యాచ్ ఉన్న రోజు తమ సొంత పనులను సైతం పక్కనపెట్టి మ్యాచ్ ను తిలకించటమే కాకుండా తమ అభిమాన ఆటగాళ్లను దేవుళ్ళ తో పోలుస్తారు. మారుతున్న కాలాన్ని బట్టి క్రికెట్లో కూడా మార్పులు వచ్చి ప్రేక్షకుల ఆసక్తిని బట్టి పొట్టి క్రికెట్ తెరపైకి వచ్చింది. ప్రస్తుతం దేశమంతా ఐపీఎల్ ఫీవర్ తో ఊగిపోతోంది. ఐపీఎల్ సీజన్ వచ్చిందంటే చాలు అప్పులు చేసి మరీ క్రికెట్ మ్యాచ్ లో యువత జోరుగా బెట్టింగ్ లకు పాల్పడుతూ ఆర్థికంగా,మానసికంగా నష్టపోయి,చెడు అలవాట్లకు బానిసై చివరికి ఆత్మహత్యలు చేసుకునే సంఘటనలు మనం చూస్తున్నాం.ఒకప్పుడు పెద్ద పెద్ద నగరాలకే పరిమితమైన బెట్టింగ్ నేడు గ్రామీణ ప్రాంతాలకు సైతం పాకింది.మండలంలోని కొన్ని గ్రామాల్లో యువత బెట్టింగులకు పాల్పడుతున్నారని, వాటి వలన వారు ఆర్థికంగా మానసికంగా నష్టపోయే ప్రమాదం ఉన్నందనీ పలువురు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.ఈ బెట్టింగ్ లపై పిల్లల తల్లిదండ్రులు పోలీసువారు దృష్టి సారించి. ఈ విషయ సంస్కృతి కి అడ్డుకట్ట వేయాలని పలువురు కోరుకుంటున్నారు.

నిర్లక్ష్యం నీడలో పెట్రోల్ బంక్..

ఆదేశాలు బేఖాతరు కనీస సౌకర్యాలు లేని వైనం..

భద్రాద్రి కొత్తగూడెం, పినపాక, ఏప్రిల్ 9 (అక్షర వెలుగు): పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్డు పెట్రోల్ బంక్, కనీస సౌకర్యాలు లేకుండా నడుపుతున్న బినామీ పెట్రోల్ బంక్ యాజమాన్యం, వర్షాకాలం వస్తే గుంతల మయం , వేసవి కాలం వస్తే అపరిసర ప్రాంతం మొత్తం దుమ్ము ధూళితో నిండి ఉంటుంది. అడగండి అది మన హక్కు..పెట్రోల్ బంకుల్లో ఈ ఆరు సేవలు ఉచితం, కొన్ని నెలలుగా పెట్రోల్, డీజిల్ ధరలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధించే పన్నుల విషయం పై తీవ్రమైన చర్చ నడుస్తోంది. ప్రతీ మీటర్‌పై వ్యాట్ రూపంలో చెల్లిస్తున్న రుసుంతో బంకుల్లో వినియోగదారులకు కల్పించాల్సిన సౌకర్యాల గురించి చాలా మందికి తెలియదు. ఒకరిద్దరు నిబంధనల పేరుతో ప్రశ్నిస్తే నిర్వాహకులు నిర్లక్ష్యంగా సమాధానం చెప్పటం తెలిసిందే. బంకుల వద్ద వినియోగదారులకు కొన్ని కచ్చితమైన సౌకర్యాలు కల్పించాల్సి ఉంటుంది. ఈ సదుపాయాలు ఏ పెట్రోల్ పంపులోనైనా అందించకపోతే మీరు ఫిర్యాదు చేయొచ్చు.

స్వచ్ఛమైన తాగునీరు

బంకుల వద్ద స్వచ్ఛమైన తాగునీటి వసతి ఉండాలి. ఇందు కోసం బంకు డీలర్ ఆర్వో యంత్రం, వాటర్ కనెక్షన్ స్వయంగా పొందాల్సి ఉంది. ఏ బంకులో కూడ తాగునీటి వసతి సౌకర్యం లేకపోతే చమురు మార్కెటింగ్ సంస్థ కు ఫిర్యాదు చేయవచ్చు.

మూత్రశాలలు, మరుగుదొడ్లు

స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా అన్ని బంకుల్లో వాహనదారులు, ప్రజల సౌకర్యార్థం శుభ్రతతో కూడిన మూత్రశాలలు, మరుగుదొడ్లు ఉండాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. పలు చోట్ల వీటిని ఏర్పాటు చేసినా వినియోగించేందుకు నిర్వహకులు వినియోగదారులకు అనుమతులివ్వటం లేదు. మరికొన్ని చోట్ల అసలు కనిపించని పరిస్థితి నెలకొంది. బంకుల్లో ఇలాంటి సౌకర్యాలు లేనట్లయితే పెట్రోలియం సంస్థలకు ఫిర్యాదు చేయొచ్చు. లీటర్ పెట్రోల్, లేదా డీజిల్ కొనుగోలు చేస్తే అందులో మనం బంకులకు 4 నుంచి 8 పైసల వరకు మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్వహణకు చెల్లిస్తున్నాం. ఆ రుసుం వినియోగదారులకు సౌకర్యాలు కల్పించాల్సి ఉంది . కానీ ఏడుళ్ళ బయ్యారం క్రాస్ రోడ్డు పెట్రోల్ బంక్ నందు ఆ సదుపాయం కల్పించడం లేదు.

ఆపదవేళ ఫోన్ సదుపాయం

అత్యవసర పరిస్థితుల్లో ఫోన్‌ను వినియోగించుకునే సదుపాయం బంకుల్లో ఉండాల్సిందే. మీరు వెళ్లే మార్గంలో ఏదైనా సమస్యలో చిక్కుకుంటే మీ వద్ద మొబైల్ ఫోన్ అందుబాటులో లేకపోతే భయపడాల్సిన పని లేదు. ఏదైనా పెట్రోల్ బంక్ ను సందర్శించటం ద్వారా మీరు ఏ నంబర్ కు అయినా కాల్ చేసుకోవచ్చు.అయినా ఏడుళ్ళ బయ్యారం క్రాస్ రోడ్డు పెట్రోల్ బంక్ నందు ఆ సదుపాయం కల్పించడం లేదు.

ఉచితంగా గాలి నింపాల్సిందే

టైర్లలో గాలి నింపటానికి గాలి శాతం తనీఖీ చేసుకోవటానికి అనువుగా బంకుల్లో కచ్చితంగా యంత్రాన్ని అందుబాటులో ఉంచాలి. గాలి నింపేందుకు కూడ ఓ వ్యక్తి ని అందుబాటులో ఉంచాలి. బంకులో పెట్రోల్, డీజిల్ కొనుగోలు చేయకున్నా, వాహనదారులు కోరితే టైర్లలో గాలి తనీఖీ చేయాలి. ఇటీవల కాలంలో వాహనాల టైర్లకు ప్రత్యామ్నయంగా నైట్రోజన్ నింపుతున్నారు. ట్యూబ్‌లెస్ టైర్లు వస్తున్నాయి. వాటిలో నైట్రోజన్ నింపాలి.

ఫిర్యాదుల పెట్టె, ప్రథమ చికిత్స కిట్టు ఉండాలి

ప్రతి బంకులో ఫిర్యాదు పెట్టే లేదా రిజిష్టర్ ను అందుబాటులో ఉంచాలి. అందులో వినియోగదారుడు తమ ఫిర్యాదులను నమోదు చేయొచ్చు. ప్రథమ చికిత్స కిట్ సౌకర్యం ప్రతి బంకు వద్ద ఉండాలి. ప్రజలకు అవసరమైనప్పుడు వాటిని ఉపయోగించుకునే వీలుంటుంది. ఈ ప్రథమ చికిత్స పెట్టెలో ఆరోగ్యాన్ని రక్షించే మందులు ఉండాలి. దీంతో పాటు అన్ని మందులపై గడువు తేదీ కూడ రాసి ఉంచాలి. పాత మందులు ఉండకూడదు. ఈ సౌకర్యం కూడా ఏడుళ్ల బయ్యారం క్రాస్ రోడ్డు పెట్రోల్ బంక్ నందు లేదు.

నాణ్యత ప్రమాణాలు తెలుసుకోవచ్చు

పెట్రోల్, డీజిల్ నాణ్యత ప్రమాణాలను తెలుసుకునే హక్కు వినియోగదారులకు ఉంటుంది. పెట్రోల్, డీజిల్ నాణ్యత పరిమాణాన్ని తెలుసుకునేందుకు పరికరాలను సిద్ధంగా ఉంచాలి. వాటి ద్వారా నాణ్యత ను పరీక్షించేందుకు హక్కు మనకు ఉంటుంది. అదే విధంగా పెట్రోల్, డీజిల్ తక్కువగా వస్తుందనే అనుమానం వచ్చినా పరీక్షించుకోవచ్చు.ఆ సౌకర్యం కూడా ఏడుళ్ల బయ్యారం పెట్రోల్ బంక్ నందు కల్పించడం లేదు.

అధికారుల పర్యవేక్షణ కరువు

బంకుల వద్ద ఎన్నో సౌకర్యాలు కల్పించాల్సిన హక్కులు ఉండి కూడ ఏ ఒక్కటి కూడ కల్పించటం లేదు. ముఖ్యంగా బంకులపై అధికారుల పర్యవేక్షణ లేకపోవటం వలన వారి ఇష్టారాజ్యంగా అవుతుంది. అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకునే వారు లేరు. ఇకనైనా అధికారులు తక్షణమే స్పందించాలి.

వైయస్సార్ తెలంగాణ పార్టీ ములుగు జిల్లా 9 మండలాల అధ్యక్షులను ప్రకటించారు

ములుగు, ఏప్రిల్ 09 (అక్షర వెలుగు): జిల్లా కేంద్రంలోని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిల అక్క ఆదేశం మేరకు ములుగు జిల్లా అధ్యక్షుడు రామసహాయం శ్రీనివాస్ రెడ్డి అన్ని మండలాలకు పార్టీ అధ్యక్షులుగా ఈ క్రింది వారిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు కొండబాయిన దిలీప్ ములుగు మండలం బల్ల ప్రతాప్ వెంకటాపురం మండలం మందాడి వీరారెడ్డి గోవిందరావుపేట మండలం బాగే నర్సింహులు తాడ్వాయి మండలం మాదరి మధు ఏటూరునాగారం మండలం కొడం లక్ష్మినారాయణ మంగపేట మండలం కల్పచర్ల బిక్షపతి కన్నాయి గూడెం మండలం బొల్లే కృష్ణార్జునరావు వాజేడు మండలం పాండియన్ రాకేష్ రాజు వెంకటాపురం మండలం నియమించారు ఈ సందర్భంగా రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమం సమానత్వం స్వయం సమృద్ధి అనే నినాదంతో పనిచేయాలని అన్నారు రాజన్న రాజ్యం కావాలంటే అది వైయస్ షర్మిలమ్మ తోనే సాధ్యమవుతుందని చెప్పారు ములుగు నియోజకవర్గం లో ప్రతి కార్యకర్త కష్టించి పనిచేయాలన్నారు వైయస్సార్ తెలంగాణ పార్టీ విధి విధానాలు ప్రజలకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉందన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అన్న తిరుపతి దుగ్యాల ప్రవీణ్ మహమ్మద్ ఖాదర్ మైదం బాబు చేను నరేష్ కొండబోయిన సాగర్ బమ్మ చింటూ కారు పాకల రమేష్ సయ్యద్ కుబుతొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **GPR PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
TITLE CODE.TELTEL02057, Cell:8464816456 Email: aksharavelugudaily@gmail.com, Website: www.aksharavelugu.com